# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శనివారం

10.01.2026


# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవ రెడ్డి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 8 :**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని వివిధ వార్డులలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.కాగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశలకు ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నారాయణఖేడ్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ రాష్ట్రశీ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించిన సమస్యల గురించి పరిష్కారం చేయలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ శీ అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, లబ్ది దారులకు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాని నెంబర్ వన్ స్థానంలో ఉంచుతామని, పట్టణంలోనీ అర్హులైనా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, వివిధ పథకాలు అందచేస్తామని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు .ఈ కార్యక్రమంలో హౌజింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గౌతమ్ మోడల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పల్లెటూరిని తలపించిన పాఠశాల ప్రాంగణం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ముందస్తు వేడుకలు కనువిందు చేశాయి. విద్యార్థులంతా రంగురంగుల సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై పండుగ శోభను తీసుకొచ్చారు. పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. విద్యార్థులు ఉత్సాహంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించి ముచ్చటగొలిపారు. సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను చాటిచెప్పేలా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ.. మన పూర్వీకులు అందించిన గొప్ప సంస్కృతిని, సంప్రదాయాలను నేటి తరం పిల్లలకు పరిచయం చేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆధునిక కాలంలో పిల్లలు తమ మూలాలను మర్చిపోకుండా ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలు వారిలో స్ఫూర్తిని నింపుతాయని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల ఆటపాటలు, కేరింతలతో పాఠశాల మైదానమంతా ఒక పల్లెటూరిని తలపించింది. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ హరికిషన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





# చైనా మాంజా ప్రాణాంతకం - ఎస్సై రాజశేఖర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి గాలిపటాలు ఎగురవేసే ఉత్సాహంలో తమ ప్రాణాలతో పాటుగా ఇతరుల ప్రాణాలకు హాని తలపెట్టవద్దని పట్టణ ఎస్సై రాజశేఖర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో గాలిపటాలు, పాలు రకాల దారం అమ్మకాలు జరుపుతున్న దుకాణాల్లో హఠాత్తుగా తనిఖీలు నిర్వహించారు. మార్కెట్ ఏరియాలో ప్రజలతో ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిల్లలు పెద్దలు కలిసి సంతోషంతో ఎగురవేసే గాలిపటాల కోసం ఉపయోగిస్తున్న చైనా మాంజా ద్వారా ప్రాణ నష్టం వాటిల్లుతుందని అన్నారు. అనేకమంది వాహనదారులు, బాటసారులు తీవ్రంగా గాయపడిన ఘటనలు గురించి వివరించారు. నిషేధం విధించిన వస్తువులు అమ్మకాలు లేదా కొనుగోలు చేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.



# కేసీఆర్‌కు భారీ ప్రాధాన్యం

# రేవంత్ రెడ్డి వ్యూహమేంటి?

- అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి కేసీఆర్ వద్దకు వచ్చి నమస్కరించడం
- మేడారం జాతర ఆహ్వాన పత్రికతో మంత్రుల్ని ఫామ్ హౌస్ కు పంపటం
- ఆయనకు ప్రాధాన్యం ఇవ్వడంలో రాజకీయ వ్యూహం ఉందన్న చర్చ?
- ఆయనను అవమానిస్తే ప్రజలు ప్రత్యేకంగా చర్చించుకునే అవకాశం?

కేసీఆర్‌కు ప్రజల్లో ఉన్న సెంటిమెంటు వ్యతిరేకత రాకుండా ఉండే వ్యూహం?



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

ఏ రాష్ట్రంలో అయినా ప్రతిపక్ష నాయకులకు ప్రభుత్వాలు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వవు. సహజంగా రాజకీయ వైరాన్ని కొనసాగిస్తాయి. ఏపీ సహా కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఈ తరహా వాతావరణం కనిపిస్తోంది.అయితే దీనికి భిన్నంగా తెలంగాణలో మాత్రం ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు మాత్రం రేవంత్ రెడ్డి సర్కారు ఎనలేని ప్రాధాన్యం ఇస్తోంది.ఇటీవల అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు హాజరైన కేసీఆర్‌ను సభలోనే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆయన కుర్చీవద్దకు వెళ్లి చేతిలో చేయి వేసి పలకరించారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి మర్యాదలు పాటించిన దాఖలాలు లేవు. ప్రతిపక్ష నేతలే అధికార పక్ష నాయకులకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. కానీ, దీనికి విరుద్ధంగా.. రేవంత్ రెడ్డి పెద్దమనసు చేసుకుని కేసీఆర్‌ను గౌరవించారు. ఇక ఇప్పుడు కూడా ఇలాంటి పరిణామమే చోటు చేసుకుంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. రెండుసార్లు తెలంగాణ పండుగగా పేర్కొనే మేడారం జాతర జరిగింది. అయితే ప్రధాన ప్రతిపక్ష నాయకుడి ఇంటికి వెళ్లి ఆయనకు ఆహ్వాన పత్రికను ఇచ్చింది లేదు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఆయన కూడా ప్రధాన ప్రతిపక్షాన్ని పెద్దగా పట్టించుకోలేదు. కానీ, ఈ దఫా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు స్వయంగా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌కువెళ్లి మేడారం జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందించారు. రావాలని పిలిచారు.అంతేకాదు రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్టు మంత్రులు పేర్కొన్నారు. ఇలా కేసీఆర్‌కు ప్రాధాన్యం ఇవ్వడం వెనుక రాజకీయ వ్యూహం ఉందన్న చర్చ జరుగుతోంది. ప్రజల్లో సహజంగా సానుభూతి ఉంటుంది. ప్రధానంగా కేసీఆర్‌ను గౌరవించడం: పార్టీలకు అతీతంగా కేసీఆర్‌ను గౌరవించాలని కోరుకునే సమాజం ఉంది.ఆయనను అవమానిస్తే దానిని ప్రత్యేకంగా చర్చించే అవకాశం ఉంటుంది. అందుకే రాజకీయాలు ఎలా ఉన్నా వ్యక్తిగా, తెలంగాణకు పెద్దగా కేసీఆర్‌ను గౌరవించడం ద్వారా ప్రజల్లో ఉన్న సెంటిమెంటు వ్యతిరేకత కాకుండా చూసుకునే వ్యూహంతోనే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సబ్ ఇన్‌స్పెక్టర్

## - నమోదైన కేసులో సహాయం చేస్తానంటూ లంచం డిమాండ్







**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

ఫిర్యాదుదారునిపై నమోదైన కేసులో సహాయం చేస్తానంటూ లంచం డిమాండ్ చేసిన వరంగల్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీ వలలో చిక్కాడు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కేయూసీ రక్షక భట నిలయంలో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీకాంత్ మరియు అతని ప్రైవేట్ డ్రైవర్ ఎం.డి. నజీర్ లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన అధికారులు, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మరింత విచారణ కొనసాగుతోంది.

# మున్సిపల్ ఎన్నికలకు సై! ఈ సారి తాడో పేడో తెల్చుడే!

- బీఆర్ఎస్ నాయకులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రభుత్వంపై ఇంత తీవ్ర వ్యతిరేకత రావడం అరుదైన పరిణామం
- రేవంత్ రెడ్డి నాయకత్వంలోని పాలనపై ప్రజలు విసిగిపోయారు



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వేడికి సిద్ధం అవుతుంది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహిస్తూ ఎన్నికల వ్యూహానికి పదును పెడుతున్నారు.ఇప్పటికే వరంగల్ జిల్లాతో సమావేశం పూర్తి చేసిన కేటీఆర్, తాజాగా హైదరాబాద్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేతలతో ప్రత్యేక భేటీ నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల నేతలతోనూ ఇలాంటి సమావేశాలు జరపనున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఈ సమావేశాల్లో కేటీఆర్ ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చి 24 నెలలు గడిచినా పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. పట్టణాలు సమస్యలకు కేంద్రాలుగా మారాయని, ప్రజలు రోజువారీ ఇబ్బందులతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీల రూపురేఖలు మారిపోయాయని, పట్టణ ప్రగతితో ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి యంత్రాలుగా తీర్చిదిద్దిన విషయాన్ని ప్రజలకు గుర్తుచేయాలని నేతలకు సూచించారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనపై ప్రజల అసంతృప్తిని స్పష్టంగా చూపిస్తున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికార పార్టీ ప్రలోభాలు, ఒత్తిళ్లకు పాల్పడినా నాలుగు వేలకుపైగా గ్రామ పంచాయతీలను బీఆర్ఎస్ గెలుచుకోవడం మారుతున్న రాజకీయ వాతావరణానికి నిదర్శనమన్నారు. కేవలం రెండు సంవత్సరాల్లోనే ప్రభుత్వంపై ఇంత తీవ్ర వ్యతిరేకత రావడం అరుదైన పరిణామమని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని పాలనపై ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఈ ఫలితాలే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు భారీ ఎదురుదెబ్బ తప్పదని సూచిస్తున్నాయని కేటీఆర్ స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల విజయంతో వచ్చిన ఉత్సాహాన్ని మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయడానికి ఉపయోగించుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు సరిహద్దుల్లో పనిచేసే సైనికుల్లా క్రమశిక్షణతో, సమన్వయంతో పని చేయాలని సూచించారు. గత రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో ఏర్పడిన సమస్యలను ప్రజల ముందుంచుతూ ఎన్నికల ప్రచారం సాగించాలని ఆదేశించారు.కరీంనగర్ జిల్లా సమావేశంలో పాల్గొన్న నేతలు తమ తమ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎన్నికల సన్నాహక స్థితిగతులను కేటీఆర్‌కు వివరించారు. ఇప్పటికే వార్డు, డివిజన్ స్థాయిలో ఏర్పాట్లు ప్రారంభించామని తెలిపారు. కరీంనగర్ బీఆర్ఎస్‌కు కంచుకోటగా కొనసాగుతుందని, గత రెండు దశాబ్దాలుగా పార్టీకి అండగా నిలుస్తున్న ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లోనూ ఘన విజయం సాధిస్తామని నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# ఒకే శాఖ ఒకే వేతనాన్ని తక్షణమే అమలు చేయాలి

**- గ్రాంట్ ఇన్ ఎయిడ్, రెగ్యులరైజేషన్, పెన్షన్, ఆరోగ్య భద్రత కల్పించాలి**

**- తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ డిమాండ్**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ దేవాదాయ శాఖ పరిధిలో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులందరికీ ఒకే శాఖ ఒకే వేతనం విధానాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో నిర్వహించిన సమావేశంలో జేఏసీ నాయకులు తమ ప్రధాన డిమాండ్లను స్పష్టం చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ పూర్తి స్థాయిలో అమలు చేస్తూ, జీవో నెం.577 ప్రకారం అర్హత కలిగిన 5625 మంది అర్చక ఉద్యోగులకు తక్షణమే ఈ ప్రయోజనం వర్తింపజేయాలని కోరారు.ప్రస్తుతం కేవలం 2622 మందికే గ్రాంట్ ఇన్ ఎయిడ్ అందుతుండగా, సాంకేతిక కారణాలు చూపుతూ మిగిలిన 3000 మందికి పైగా సిబ్బందిని విస్మరించడం అన్యాయమని పేర్కొన్నారు. అలాగే దేవాలయాల్లో రెండేళ్లు పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, తాత్కాలిక, దినసరి వేతన ఉద్యోగులను మానవీయ దృక్పథంతో రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది అర్చకులు నెలకు రూ.5000 కూడా పొందలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు .దేవాదాయ శాఖలో అధికారులు ప్రభుత్వ ఖజానా ద్వారా వేతనాలు, పెన్షన్లు పొందుతుండగా, అదే శాఖలో ఆలయ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించే అర్చకులకు ఈ సౌకర్యం లేకపోవడం వివక్షకు నిదర్శనమని అన్నారు. చట్టంలో అవసరమైన సవరణలు చేసి, అర్చక ఉద్యోగులందరికీ ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. దైవసేవలో సుదీర్ఘకాలం పనిచేసి పదవీ విరమణ చేసిన అర్చకులకు పెన్షన్ సౌకర్యం, విధుల్లో ప్రమాదవశాత్తు మరణించిన లేదా అనారోగ్యానికి గురైన సిబ్బంది కుటుంబాలకు బీమా పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.అలాగే అర్చక ఉద్యోగులు, వారి కుటుంబాలకు నగదు రహిత వైద్యం కోసం హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్ మంజూరు చేయాలని, కారుణ్య నియామకంగా వచ్చిన



ఉద్యోగులకు కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖలో ఔట్ సోర్సింగ్, సూపరిన్యూమరరీ వ్యవస్థలను రద్దు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశం హెచ్చరిక కాదని, వేలాది అర్చక కుటుంబాల ఆకలి కేకల ప్రతిధ్వని మాత్రమేనని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్ డి.వి.ఆర్ శర్మ, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సముద్రాల రమణరావు, ముఖ్య అర్చకులు జి. రఘుస్వామి, దేవస్థాన సూపరింటెండెంట్ బి. శ్రీనివాస్తో పాటు పలు జిల్లాల అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిపై దాడి కేసులో నిందితుడిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు,అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయిరాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నర్సింగపూర్ గ్రామానికి చెందిన గండి శ్రీధర్ తండ్రి పోచయ్య అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన సావనపెల్లి శశి ప్రీతమ్ తండ్రి వెంకటేష్ పై తేదీ 07 జనవరి రోజున బోయిన్‌పల్లి మండలం దేశాయిపల్లి శివారులో కత్తితో దాడి చేయగా బాధితుడికి రక్తగాయాలు కావడం జరిగింది.శశి ప్రీతమ్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా గండి శ్రీధర్ ని నర్సింగాపూర్ గ్రామ శివారులో ఉన్నాడన్న నమ్మకమైన సమాచారం మేరకు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని నిందితుడి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కత్తి, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని ఈరోజు రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి తెలిపారు.చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.



# మేడారంలో ఆదివాసీల సాంస్కృతిక పునర్జీవనం











**సమ్మక్క, సారలమ్మ తల్లుల చరిత్రను తెలిపే 7వేల బొమ్మలు**

**- రాతి కట్టడాల పై కోయల చరిత్రకు**

**- సంభంధించిన చిహ్నాలు**

**- గద్దెల ప్రాంగణం లోపల అధ్యాత్మిక జీవన ప్రతిరూపాలు**

**- వెలుపలి రాతి కట్టడాలపై కోయల జీవన ప్రతిబింబించే చిత్రాలు**

**- రాతి కట్టడాల కోసంనాలుగు వేల టన్నుల గ్రానైట్ వినియోగం**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

మేడారంలోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన మాస్టర్ ప్లాన్‌లో శాశ్వత నిర్మాణాలు చేపట్టడంతోపాటు ఆదివాసీల సాంస్కృతిక పునర్జీవనానికి వేదికగా తీర్చదిద్దుతోంది. ప్రతీ రెండేళ్ళకోసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతర సందర్భంగా వచ్చే లక్షలాది భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు, వసతులు చేపట్టడం గత కొన్నేళ్ళుగా సాగుతోంది. ఈసారి మాత్రం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి భిన్నంగా మేడారంలో మాస్టర్ ప్లాన్ అమలుకు నిర్ణయం తీసుకున్నది. ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా దాదాపు రూ. 250 కోట్ల వ్యయంతో శాశ్వత ప్రతిపదికన నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగా సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ పనులను పూర్తిస్థాయిలో రాతి కట్టడాలు నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు.

## రాతి కట్టడాల కోసంనాలుగు వేల టన్నుల గ్రానైట్ వినియోగం

మేడారం గద్దెల ప్రాంగణంలో చేపడుతున్న రాతి కట్టడాల కోసం నాలుగువేల టన్నుల గ్రానైట్ వినియోగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ఆళ్ళగడ్డ ప్రాంతంలోని ఈ ప్రత్యేక గ్రానైట్‌ను గద్దెల చుట్టూ రాతికట్టడం, ప్రాకారం, ప్రవేశ ద్వారాల నిర్మాణానికి వినియోగిస్తున్నారు. 500 సంవత్సరాలలో ఇలాంటి రాతి కట్టడం మరెక్కడా లేదంటున్నారు. చరిత్రలో ఒక మైలు రాయిగా నిలవనుంది. గద్దెల ప్రాంగణంలో చేపట్టిన నాలుగు వేల టన్నుల గ్రానైట్‌పై సమ్మక్క, సారలమ్మ తల్లుల చరిత్రను తెలియజేసే 7వేల బొమ్మలతో ప్రాంగణంలో నిర్మాణం శరవేగంగా కొనసాగుతోంది. టార్గెట్ వంద రోజుల లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయి. ఈ నెల 12వ తేదీలోపు పనులను పూర్తిచేసి ఈ నెల 20వ తేదీలోపు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాయచోటి నుంచి తెప్పించిన భారీ గ్రానైట్ రాళ్లను 600 కిలోమీటర్ల దూరంలోని మేదారానికి తరలించారు. వీటిని చెక్కేందుకు ఏపీలోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో దాదాపు 450 మంది కళాకారులు నెలల తరబడి రేయింబవళ్లు శ్రమించారు. అన్నమయ్య జిల్లాకు చెందిన కళాకారులు పాల్గొన్నారు.

# మానవత్వం మిగిలే ఉంది అని నిరూపించిన దాతలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బాధితునికి మెరుగైన వైద్యం కోసం 10వేల ఆర్థికసాయం అందజేత మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ నాంపల్లి గ్రామానికి చెందిన శనిగరపు శైనుకు ఉండడానికి కూడా స్వంత ఇల్లు లేక వేరేవాళ్లు కట్టి విడిచి పెట్టిన ఇల్లు ఉంటే అనారోగ్యంతో ఉన్న శైనును ఆ ఇంట్లో ఇతన్ని పడవేశారు. ఆటో నడుపుతూ జీవనము కొనసాగిస్తున్న క్రమంలో విధివక్రించి ఇతనికి కుడి కాలు చేయి పడిపోయింది. మెదడులో బ్లడ్ క్లాట్ అయ్యి వేములవాడలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో చూపిస్తే ఇక్కడ ట్రీట్మెంట్ లేదు కరీంనగర్ తీసుకొని వెళ్ళమని అక్కడి డాక్టర్లు చెప్పారని ఇతనికి ఇంకా బ్లడ్ క్లాట్ అవుతుందని అతని చేతిలో చిల్లిగవ్వ లేక మెరుగైన వైద్యం కోసం ఎదురు చూస్తున్న నాంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద శైనూకు మీ వంతు సహకారం అందించండని అతని బంధువులు సమాచారం ఇవ్వడంతో ట్రస్టు మరియు ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగా దాతలు విరాళాల రూపంలో దాదాపు 7200 వరకు అందించగా ట్రస్టు ద్వారా మరికొంత కలిపి శైనూకు మెరుగైన వైద్యం కోసం 10వేల రూపాయలు అందించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు మహమ్మద్ అబ్దుల్ రఫీక్ పాత్రికేయ మిత్రులు కనుకుల ఆనంతరెడ్డి సామల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# కామారెడ్డి నూతన డీసీసీ కార్యాలయం ప్రారంభం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన డీసీసీ కార్యాలయంను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్ రావ్లు ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులుగా ఏలే మల్లిఖార్జున్ పదవి భాధ్యతలు స్వీకరించారు. జీ ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను అట్టహసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్, మామిళ్ళ అంజయ్య,మాజీ ఎంపీటీసీ, నిమ్మ విజయకుమార్, దేవరాజ్ గౌడ్,గోని శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,చాట్లా వంశీ, పిడుగు సాయిబాబా, సలీం, గడ్డమీది మహేష్,తాటి ప్రసాద్,రవీందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు, మహేష్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ పై ఎమ్మెల్యే అనుచరుడి బూతుపురాణం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరుడి బూతు పురాణం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అయినా అనుచరుల పై రికవరీ మోడ్ అంటూ గురువారం ఎన్.టీవీ లో కథనం వెలుగులోకి వచ్చింది. సీనియర్ రిపోర్టర్ అందుగుల రమేష్ అందించిన కథనంతో ఎమ్మెల్యే అనుచరుడు సీనియర్ నేత రాంచందర్ శుక్రవారం ఉదయం చరవాణిలో తీవ్ర స్థాయిలో దుర్భాషలు చేసిన ఘటన ప్రజాస్వామ్యానికి పరాకాష్టగా మారింది. ప్రజలే వార్తలు, వార్తలే ప్రజలుగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పై మానసిక వికలాంగుడిగా వ్యాఖ్యలు చేసిన ఘటన పై మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ ఘటన పై రమేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో పెరుగుతున్న అవినీతి అక్రమాల పై అధికార పార్టీ నేతల ప్రమేయం గురించి కథనం ప్రసారం కావడంతో జరిగిందని అన్నారు. అందుకు తనపై దాడి చేస్తానని బెదిరింపులకు గురిచేయడం అసభ్య పదజాలం వాడటం పాలితులకు శాపం అని అన్నారు. తను మాజీ జర్నలిస్ట్ అని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కోల్ బెల్ట్ కత్తుల బోనులో జర్నలిస్టులు నిరంతరం దాడులకు గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై గత సంవత్సరం మావోయిస్టులు కరపత్రాలు ప్రచారం చేయడం వెంటనే ఎమ్మెల్యే



వినోద్ కు భద్రత కల్పించడం అదే సమయంలో ఓ జర్నలిస్ట్ పై దాడి జరగటం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ క్రమంలో రమేష్ పై ఎమ్మెల్యే అనుచరుడి బూతుపురాణం, బెదిరింపులు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టుల బ్రతుకులకు భద్రత బరోసా లేదనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సంఘటన పై బెల్లంపల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం..

## రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణి

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్09/01/2026**

ఫరూక్ నగర్ ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గందే సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 25000 నోట్ బుక్స్ షాద్ నగర్ ఆర్యవైశ్య వ్యాపారస్తుల ఆర్థిక సాయంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు మేము కూడా ఇదే పాఠశాలలో చదివి ఈ విధంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన నాగిళ్ల భవాని ప్రసాద్ మరియు ఫరూక్నగర్ మండలాధ్యక్షులు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, బుక్స్ కమిటీ కో- కన్వీనర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్, సామాజిక కార్యకర్త మరియు యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్, మండల కోశాధికారి యశ్వంత్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రాజశేఖర్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి మిట్ట రమేష్, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## సంస్కృతి సంప్రదాయాలను కాపాడాకోవాలి

**- మహిళ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎన్ జ్యోతి.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

భారత జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నేడు జగద్గిరి గుట్ట సిపిఐ కార్యాలయంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు హైమావతి వహించగా ముఖ్య అతిథులుగా భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నిదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినం దనీయమని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోని భవిష్యత్తు తరాలకు అందించవచ్చని అన్నారు. మహిళలు కూడా కేవలం ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రానిస్తున్నారని దాని కోసం ఇక్కడ కూడా మహిళలు ఐక్యం కావాలని బూర్జవా లక్షణాలను తొలగించి మన సంప్రదాయలను కాపాడుకోవడానికి అవినీతి,మద్యం లాంటి అవలక్షణాలను తొలగించడానికి ప్రయత్నం చెయ్యాలని కోరారు.ఈ సందర్భంగా మొత్తం 53 మంది పాల్గొనగ మొదటి బహుమతి సరితకు రెండవ,మూడవ బహుమతి లను ఇవ్వగ ప్రతి ఒక్కరికి బహుమానలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో




మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు గిరిజ,మాధవి, ప్రజా నాట్యమండలి కార్యదర్శి ప్రమీల,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం,సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,రాములు,సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేష్, దుర్గయ్య, నాయకులు నర్సింహారెడ్డి, సహదేవరెడ్డి, చంద్రకాంత్,ఇమామ్,నర్సింహా,మల్ల రెడ్డి, పవన్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నర్సింగ్ కు అండగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**- 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ఎమ్మెల్యే**

**- ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని కార్పొరేటర్ మరియు బిఆర్ఎస్ నాయకుల చేతులమీదుగా అందజేత.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 126 - జగద్గిరిగుట్ట డివిజన్ నివాసి, సీనియర్ పాత్రికేయులు నర్సింగ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక పాత్రికేయులు, నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గతంలో జగద్గిరిగుట్ట లోని విలేకరి నర్సింగ్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆదుకుంటామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం రూ. 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ప్రకటించగా, శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కే.జగన్ మరియు బిఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకులు....ఎమ్మెల్యే తరపున నర్సింగ్ ను పరామర్శించి నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం బిజీగా ఉండే పాత్రికేయులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని, జర్నలిస్టులను ఆదుకోవడానికి తాను, తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్



ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పార్టీ నాయకులు బాబు గౌడ్, మల్లేష్, ఆజం, పాపిరెడ్డి, శశిధర్ ముదిరాజ్, బండ మహేందర్, మెట్ల శ్రీను, సయ్యద్ సాజిద్, ముంతాజ్ అలీ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి బాబా, ఉపాధ్యక్షులు శ్రీధర్, నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ది ఇంగ్లీష్ స్కాలర్ స్కూల్ లో ఫెస్ట్ అండ్ ఫన్....ఫుడ్ ఫెస్టివల్ ని ప్రారంభించిన దుందిగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ కృష్ణవేణి-కృష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 295 డివిజన్ భౌరంపేట్ లోనిది ఇంగ్లీష్ స్కాలర్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెస్ట్ అండ్ ఫన్....ఫుడ్ ఫెస్టివల్ ని దుందిగల్ మున్సిపల్ మాజీ చైర్మన్ కృష్ణవేణి-కృష్ణ మరియు భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా 220 మంది విద్యార్థులతో 120 రకాల వెరైటీలతో ఏర్పాటు చేసిన స్టాల్ ని సందర్శించారు. అనంతరం విద్యార్థుల దగ్గర వాటిని కొనుగులు చేసి రుచి చూసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంత చిన్న వయస్సు నుంచే విద్యార్థులచే ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయించడం వల్ల వారు స్వయంగా తయారు చేసిన స్వచ్ఛమైన ఆహార పదార్థాలను విక్రయించడం ద్వారా వారిలోసహకారం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించిన స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మౌనిక-విష్ణువర్ధన్ రెడ్డి గారు, ప్రధానోపాధ్యాయులు కుమ్మరి శ్రీశైలం గారు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.ఎండి గౌస్కి 50, 000, అక్కినబోయిన మణెమ్మ కి60, 000,గోడే ఆకాష్ కి ₹60,000,శనిగరం వరుణ్ కుమార్ కి 33,500,డప్పు బాబు రావు కి ₹2,500. లను అందజేశారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ



ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సందర్భంగా పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి**

జనవరి 10న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈరోజు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా హనుమంత్ రావు సతీమణి మైనంపల్లి వాణి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆదర్శప్రాయమని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంతరావు సేవా భావన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ విజయవంతంగా జరగడంలో కార్యకర్తలు, అభిమానులు విశేషంగా సహకరించారు.



## జాతీయ పౌర సరఫరాల పతాక దుకాణాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 273-నిజాంపేట్ డివిజన్ పరిధిలోని డబుల్ రూమ్ ప్రాంతంలో మంజుల గారు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పతాక దుకాణాన్ని (3307013) నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, దాసరి మహేష్, కొలన్ సత్తి రెడ్డి, బాల బ్రహ్మచారి, శంకర్ ముదిరాజ్, అనిల్, వికాస్, జైపాల్, గోవర్ధన్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**- నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం కుత్బుల్లాపూర్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా ని కలిశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులతో కలిసి కమిషనర్ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమస్యలను వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24డివిజన్లకు సంబంధించిన పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వినతి పత్రం అందజేసి.. వాటి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న రోడ్డు వర్క్స్, కమ్యూనిటీ హాల్లు,పార్కుల అభివృద్ధి, మహిళా భవనాలు, కాంపౌండ్ వాల్స్, వీధి లైట్లు, డ్రైనేజి సీసి కెమెరాలు త్వరతగతిన పూర్తి చేయాలని కమిషనర్ ను కోరారు.సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా పాలనా సౌలభ్యం కోసం కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పాటు చేసి, 24డివిజన్లను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలిపారు. గత 10ఏళ్ల బిర్ఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ పూర్తిగా నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారాని విమర్శించారు.



## బీవీ జీ రామ్ జీ బిల్ అందరికి ఆమోదయోగ్యం

**- బీజేపీ నవాబ్ పేట్ మండల ప్రధాన కార్యదర్శిపత్తెపురం ప్రభాకర్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



బలమైన గ్రామాలు - అభివృధి చెందిన భారత్ మోదీ గారి లక్ష్యంఈ మార్పులవల్ల కూలీలకు, రైతులకు ఎక్కువ పని, మెరుగైన వేతనం, గౌరవప్రదమైన జీవనం లభిస్తుంది

**ఏ నామ్ దార్ నహీ...! కామ్ దార్ హై...!!**

ఈ బిల్లులో అనూహ్యమైన ప్రయోజకమైన మార్పులు చోటుచేసుకున్నాయి - పని దినాల పెంపు 125 రోజులు - కనీస వేతనం రోజుకి 240 గా పెంపు- రైతులకు లబ్దిదాయకంగా కూలీల కొరతలేకుండా విధివిధానాలు- స్కిల్ డెవలప్మెంట్- బయోమెట్రిక్ హాజరు, జియో ట్యాపింగ్ ద్వారా పని జరిగే ప్రదేశం తెలిపే విధానం, జవాబుదారీతనంప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిపాదించిన వికసిత్ భారత 2047 లక్ష్యన్ని సాధించే దిశగా ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది, సంక్షమం పై ఆధారపడే స్థితినుండి స్వావలంబన వైపు నడిపించే విధంగా ఇది రూపుదిద్దుకుంటోంది, ఉపాధి హామీ పథకం పనుల ఎజెండా లో 50% గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు పనులు ఎంపిక చేయాలనీ కేంద్ర సర్కార్ ఈ పథకంలో కొత్తగా అనేక సంస్కరణలు తీసుకువచ్చింది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుంది తద్వారా పట్టణానికి వలసలు తగ్గుతాయి ప్రభుత్వ నిధులను అనుత్పాదకత వైపు అడ్డగోలుగా నీళ్ళలా నిధులను ఖర్చుపెట్టకుండా చేసిన సవరణలతో అనామత్ గాళ్ళకు ఆయాసం వస్తోందిఈ జీవోతో ఎవరికి ఇబ్బంది లేదని ప్రతిపక్షలకు ఎందుకు అంత ఆయాసం అవుతుందని, ఈ ధోరణి వారి అభద్రత భావానికి, అసహనానికి నిదర్శనం.

# మియాపూర్ లో కాంగ్రెస్ నేత మన్నేపల్లి సాంబశివరావు జన్మదిన వేడుకలు, నూతనపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే పల్లి సాంబ శివరావు జన్మదిన వేడుకలు గురు వారం సాయంత్రం మియాపూర్ బాలాజీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్నేహి తులు, శ్రేయోభిలాషుల, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. తొలుత వారిని శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజక వర్గం ఇంచార్జీ బండి రమేష్, ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్ లుకలసి మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ బొల్లారం ఇ రోడ్డు బాలాజీ నగర్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నేపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యాలయాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసి ప్రారంభించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ , కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జీ బండి రమేష్ , ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్ లు మన్నే పల్లి సాంబశివరావు కి జన్మదిన శుభాకాం క్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ముఖ్య అతిథులను మన్నెపల్లి సాంబశివ రావు ప్రత్యేకంగా శాలువా లతో సత్కరించి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,కావూరి ప్రసాద్, ఊరిటి వెంకటరావు, సునీత ప్రభాకర్ రెడ్డి,శశిధర్ పట్వారీ,నల్ల మల్ల రమేష్, కొడాలి రవి, సాంబశివ రావు,తాంద్ర రామచందర్ గౌడ్, కవిరాజ్, ,కృష్ణగౌడ్, రాజన్, లక్ష్మీ నారా యణ,రాజేంద్రప్రసాదు, అమర్,



యలమంచి ఉదయ్ కిరణ్, సత్తి రెడ్డి , పద్మిని ప్రియదర్శిని,రవి గౌడ్, కామినేని శ్రీనివాస్, రమేష్,రెహమాన్,శివ, ప్రభా కర్ గౌడ్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే తిరుగుబాటు తప్పదు

**- కుత్బుల్లాపూర్ టి యు డబ్ల్యూ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ హెచ్చరిక**

**- అక్రిడిటేషన్ కార్డుల కోతపై ఆగ్రహం.. త్వరలో పోరాట కార్యాచరణకు సిద్ధం కావాలి...**

**-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి యు డబ్ల్యూ జె –హెచ్ – 143) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలి స్టుల విస్తృత స్థాయి సమావేశం సూరారం వి ఐ పి ఫంక్షన్ హాల్ లో జరిగిన నియో జకవర్గ అధ్యక్షులు సుధీర్ మంకాల అధ్యక్ష తన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షమాన్ని విస్మరిస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**గతంలో సంక్షమం - ప్రస్తుతం నిర్లక్ష్యం**

గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు అండగా నిలిచామని మారుతి సాగర్ గుర్తు చేశారు. నాడు 23 వేల అక్రిడిటేషన్ కార్డులు అందించడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ హెల్త్ కార్డుల ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందిం చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో 42 కోట్ల సంక్షమ నిధిని ఏర్పాటు చేశారని, కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీలు ఇచ్చి రెండేళ్లు గడు స్తున్నా ఒక్క రూపాయి కూడా కేటాయిం చలేదని విమర్శించారు.

**కొత్త జీవోలతో జర్నలిస్టుల మధ్య చిచ్చు**

ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జీవోల వల్ల దాదాపు 13 వేల అక్రిడిటేషన్ కార్డులకు కోత పడిందని, ఇది జర్నలిస్టులకు తీరని నష్టమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగాకేబుల్ జర్నలిస్టులకు అన్యాయం చేయడం సరికాదు. లి డెస్క్ జర్నలిస్టులకు విడిగా జీవో జారీ చేసి, క్షత్రస్థాయి జర్నలిస్టులకు వారికి మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలి.–252 జీవోను వెంటనే సవరించాలి, లేనిపక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తాం."జర్నలిస్టుల సంక్ష మానికి కృషి చేస్తే పాలాభిషేకం చేస్తాం.. విస్మరిస్తే రోడ్లపై నిలదీస్తామని మారుతి సాగర్‌హెచ్చరించారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం, ధర్నాలు, రాస్తారోకోలు చేపడ తామని స్పష్టం చేశారు. పదవులను పొడి గించుకోవడంపై ఉన్న శ్రద్ధ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు.

**టి యు డబ్ల్యూ జె -హెచ్ -143**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక...**

ఈ సమావేశం అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యుజే హెచ్ 143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడుగా సింగిరెడ్డి కృష్ణ రెడ్డి (సూర్య), అధ్యక్షుడుగా మాదగారి సుగ్రీ వుడు ( సీనియర్ జర్నలిస్టు ప్రజాజ్వాల ఎడిటర్,) ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి (సీవీఆర్), కోశాధికారిగా ఎర్రోళ్ల బాబు (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా మహేందర్ రెడ్డి (సాక్ష), బాన్సువాడ వెంకటేష్,కోడ శ్రీనివాస్ (99టీవీ), కళ్యాణ్ (నవ తెలంగాణ), సహాయ కార్యదర్శి సాయి జుట్టు, ప్రమోద్, సూర్య చందర్, ప్రసాద్, కార్యవర్గ సభ్యులు యాకూబ్, పాండురంగ, బిక్షపతి,పలనాటి శివ కుమార్ కార్యనిర్వాహక కార్యదర్శి, పెంటయ్య, సందీప్ ,పి శివలు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, మాజీ అధ్యక్షులు అమరేందర్, రాష్ట్ర నాయకులు ఉద్దం డపురం వెంకటేష్ గౌడ్, రవి చంద్ర, రాష్ట్ర నాయకులు శివాజీ, శ్రీనివాస్, నియోజ కవర్గ ప్రధాన కార్యదర్శి మరియు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్

**ఎల్బీ నగర్ నీలగిరి వార్త (జనవరి 9)**

సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశ మనం పొందగలుగుతున్నారని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామా న్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు పేర్కొన్నారు. అనారోగ్యంతో వివిధ ప్రైవేటు ఆసుప త్రులలో చికిత్స పొందిన పలువురు తమ ఆర్థిక ఇబ్బందుల రిత్యా మధుయాష్కీ గారిని సంప్రదించగా.. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. వనస్థలిపురం కు చెందిన సరిత (రూ. 17,500/–), బింగి పడిగే శ్వర్ రావు ( =o. 25,000/–), చంపా పేట కు చెందిన గ్యార లత ( రూ. 42,500/–), కర్మన్ ఘాట్ కు చెందిన స్వర్ణ అనిల్ కుమార్ (రూ. 30,000/–), హయత్ నగర్ కు చెందిన రాజేందర్ గౌడ్ ( రూ. 60,000/–), సురకంటి కిషోర్ రెడ్డి ( రూ. 46,500–/, శ్రీనివాస్ చారి ఎర్ర వల్లి 30,000/–, నక్క సుధాకర్ గౌడ్ 60,000/– కుళవిందర్ కౌర్ సింగ్ ( రూ. 47,500/–), మహ్మద్ ఇస్మాయిల్ (రూ. 27,500/–), ఐడకోట్ల కార్తీక్ యాదవ్ ( రూ.60,000/–), అరేయి యశోద ( రూ.51,000/–), గుడాల పెద్ద యాదమ్మ (రూ.25,000/– ) అనమోని నిర్మల (రూ.60,000/– ) ధనవత్ కౌసల్య (రూ. 60,000/)– లకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి.. చెక్కులను హయత్ నగర్ లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమే



నని వారి సంక్షేమానికి కృషి చేస్తుం దన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి , చెన్నగోని రవీందర్ గౌడ్ , కుట్ల నర్సింహా యాదవ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , మేఘవత్ గణేష్ నాయక్ , బాబా యాదవ్, సుధాకర్ గౌడ్, కారుకొండ శివ కుమార్, గుడాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.ఆర్. డిజి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**మల్కాజిగిరి, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 09:**

మల్కాజిగిరి లోని నేరెడ్మెట్, న్యూ విద్యానగర్ ప్రాంతంలోని ఎస్.ఆర్. డిజి పాఠశాలలో సంక్రాంతి పండుగ సంద ర్భంగా శుక్రవారం విద్యార్థులు మరియు వారి తల్లులతో కలిసి జరిగిన ముగ్గుల పోటీ ఎంతో ఉత్సాహంగా సాగింది. పాఠ శాల ఆవరణంతో పాటు మొత్తం వాతా వరణాన్ని సంప్రదాయ సంక్రాంతి పండగ వైభవంతో నింపేలా అలంకరించారు. విద్యార్థులు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులు తీర్చిది ద్దారు. ఈ ముగ్గులు సాంస్కృతిక సౌంద ర్యానికి, సృజనాత్మకతకు అద్దం పడ్డాయి. అదనంగా బాలురకు పతంగుల పోటీ నిర్వహించగా, చిన్నారులు ఆకాశాన్ని రంగులతో నింపారు. భోగి మంటలు, గొబ్బెమ్మలు, భోగి పండ్లు పోయడం, హరిదాసు వేషధారణలో సంకీర్తనాలు పాడటం వంటి సాంప్రదాయ కార్యక్రమాలతో విద్యార్థులు ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డిజిఎం రాధిక, ప్రశాంతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో శ్యామల హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రంగోలీలు మన తెలుగు సంస్కృతికి ప్రతీకలని, పండుగ వేడుకలకు మరింత శోభను చేకూరుస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయాలను కొత్త తరానికి అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని అభినందించారు. ఉపప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో ఈ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సంస్కృతి పట్ల ఆసక్తి,



తల్లిదండ్రులతో బంధం మరింత బలపడినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి.

# కోటిన్నర నిధులతో రోడ్డు నిర్మాణం పనులు

**- మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత**

**తాండూరు, జనవరి 9 నీలగిరి వార్త :**

కోటిన్నర నిధులతో రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టడం జరిగిందని తాండూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత అన్నారు. శుక్రవారం పట్టణంలోని 24 వార్డులో సేంట్ మర్ప్ఖ ఇంటర్నేషనల్ స్కూల్ ముందు ఆర్ అండ్ బి నిధుల 1.5ఫతీ ద్వారా రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. నిధులను కేటాయించి పనులను ప్రారంభించినందుకు ఎమ్మెల్యే మనోహర్రెడ్డికి 24 వార్డు ప్రజల తరపున వార్డు కౌన్సిలర్ సాహూ శ్రీలత లక్ష్మీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ 25 వార్డు మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు వనం సుభాన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వాలి శాంత్ కుమార్ , కావలి సంతోష్ కాలనీ వాసులు గురు రాజు, రాజమాల్లరెడ్డి, ఆకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.



# నచికేతన్ తపోవన్ పాఠశాలల్లోసంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మాదాపూర్‌లోని, నచికేతన్ తపోవన్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో తీర్చిదిద్ది తమ ప్రతిభను చాటుకున్నారు. ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ విశిష్టతను, రైతు ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పండుగ నేపథ్యానికి తగ్గట్టుగా పాఠశాల అంతటా మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. అందరూ కలిసి సంప్రదాయ రీతిలో పొంగలి వండి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. నేటి తరానికి మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.



# పి ఎ సి చైర్మన్ గాంధీ చే న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీలు ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శుక్ర వారంరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , సాయి హర్ష బిల్డర్స్ అధినేత బలరామ్ యాదవ్ నూతన సంవత్సర డైరీలు, తెలుగుజ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ల ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్, రమేష్ యాదవ్, కృష్ణ యాదవ్, యాదిరెడ్డి, అవధిష్ నారాయణ, హనుమంత రెడ్డి, మల్లేష్ యాదవ్, టి వెంకటేష్, ఆంజనేయులు, రేపల్లె అశోక్, జైపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, సందీప్, పుండరీకం, సన్నీ యాదవ్, వీరన్న, పగిడి శివ, సత్యనారాయణ, పలువురు జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ గాంధీ అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.





# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎం విజయ్ కుమారి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ను ఆర్టీసీ డిపో నూతన మేనేజర్ విజయకుమారి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్టీసీ కి పలు సూచనలు చేశారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నందున మహిళా ప్రయాణికుల పట్ల సిబ్బంది మర్యాదగా నడుచుకునే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ కలిగిన క్రికెటర్లను వెలికితీయడంసంతోషకరం

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందించుకొని క్రీడల్లో రాణించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.దేవరకొండ పట్టణంలోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో యువ నాయకులు నేనావత్ అభిలాష్ నాయక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న దేవరకొండ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ – 2026 ను ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్క్రీడలు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆయన సూచించారు.క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు.తమ ప్రభుత్వం యువతను ప్రోత్సహించేందుకు త్వరలో దేవరకొండలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా రంగ అభివృద్ధిపై విధివిధానాలను రూపొందించనున్నట్లు తెలిపారు. దేవరకొండ క్రీడల అభివృద్ధి కోసం చర్యలు చేపడతామని వెల్లడించారు.దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మినీ స్టేడియాల నిర్మాణంపై యోచిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ పి ఆర్ కిడ్స్ పాఠశాలలో చిన్నారులతో ముందస్తు సంక్రాంతి సంబరాలు

దేవరకొండ నీలగిరి వార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా భోగి సంక్రాంతి కనుమ ప్రాముఖ్యతలను ప్రిన్సిపల్ తెలియజేయగా చిన్నారులు సరదాగా గాలిపటాలను ఎగురవేశారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన తల్లిదండ్రులను ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ శ్రవణ్, లింగం లు మాట్లాడుతూ సంక్రాంతి పండగ వచ్చిందంటే చిన్నారుల ఆనందాలకు అవధులు ఉండవని తెలిపారు. భోగి తీపి పదార్థాలు గంగిరెద్దులు గాలిపటాలు బొబ్బెమ్మలు లతోపాటు ఆవులను పూజించే గొప్ప పండుగ సంక్రాంతి అని తెలిపారు సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# పేద విద్యార్డులు చదువులో రాణించాలి నాగారం సర్పంచ్ గుంటకండ్ల రామచంద్ర రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రభుత్వ కాలేజ్ లో చదివే పేద విద్యార్థులు చదువులో రాణించాలని, ప్రైవేటులో చదివే విద్యార్డులతో సమానంగా పోటి పరీక్షలలో ర్యాంక్ లు సాధించాలని నాగారం సర్పంచ్ మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తండ్రి గుంటకండ్ల రామ చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత భోజనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల ఆకలి తీర్చేందుకు గుంటకండ్ల సావిత్రమ్మ జ్ఞాపకార్థం ఉచిత మధ్యాహ్న భోజనం చేయడం జరిగిందన్నారు.. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు పెరుమాళ్ళ యాదయ్య, గుంటకండ్ల వేమన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోరెంట్ల నవీన్ కుమార్, అధ్యాపకులు వీడిఎస్ ప్రసాద్, వాసు, గురువయ్య,సైదులు బషీర్,ఉన్నిసా, వెంకట కృష్ణమాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎం డి ఆర్ టి చేసిన ఏజెంటును సన్మానించిన బ్లియాస్ (బి ఎం ఎస్ )నాయకులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో ఏజెంటు అయిన రామావత్ రాజును తన ఏజెన్సీలో మూడుసార్లు ఎం డి ఆర్ టి చేయడం పట్ల దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యా లయంలో బ్లియాస్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించి బహుమతిని అందించారు. ఈ సందర్భంగా బ్లియాస్ (బిఎంఎస్) అధ్యక్షులు ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామం నుండి 2002 లో సాధారణ ఏజెంట్గా ప్రారంభించి తన వృత్తిని దైవంగా నమ్ముకొని కృషితో తన ఏజెన్సీలో మూడవసారి ఎం డి ఆర్ టి సాధించాడని అందుకు తమ బ్లియాస్ (బి ఎం ఎస్) తరపున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానించడం జరిగిందని తెలిపారు. వృత్తిని వృత్తిగా చేయాలని ప్రవృత్తిగా చేయవద్దని తెలిపారు. వయసు చిన్నది కాబట్టి మరింత బిజినెస్ చేయడానికి కృషి చేయాలని తెలిపారు. తాము సైతం 46 సంవత్సరాలలో నాలుగు సార్లుఎం డి ఆర్ టి చేయడం జరిగిందని రాజును ఆదర్శంగా తీసుకొని నేను సైతం మరింత ముందుకు పోతానని తెలిపారు. ఏజెంట్లు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటూ మరింత బిజినెస్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్ మాట్లాడుతూ బ్రాంచ్లో అంచలంచలుగా ఏజెంట్లు తన తన వ్యాపార అభివృద్ధికి బాటలు వేసుకోవడం గొప్ప విషయం అని తెలిపారు .వారికి బ్రాంచ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. డివో శంకర్ మాట్లాడుతూ పట్టుదల దీక్ష ఉన్నటువంటి రాజు వ్యాపార అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లియాస్ అధ్యక్షులు ఇమ్మడి భద్రయ్య ప్రధాన కార్యదర్శి మద్దెల వెంకటయ్య, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు కాయితి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు సపవట్ నిరంజన్, ఆర్గనైజర్ కొణిదల దశరథ, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, మాల్ సాటిలైట్ మేనేజర్ ఆర్. శివకృష్ణ, డి వో లు శంకర్ , లిమ్యా, రఘురాం నాయక్, ఎం డి ఆర్ టి చేసిన రమావత్ రాజు, ఎం జగన్మోహన్, లక్ష్మీనారాయణ, ఎస్ కృష్ణయ్య జానీ ,ఉడత శంకర్, వాల్యా, బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తా వద్ద ఉయ్యాల ప్రభు కుమార్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించే మామ 90స్ కిచెన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రత్యేక తరహాలో స్పెషల్ గా రాగి ముద్దను కలుపుతూ బగారా రైస్ తో నాన్ వెజ్ మూడు కూరలను అందిస్తూ నాణ్యత రుచి, శుచి పాటిస్తూ సరసమైన ధరలలో కస్టమర్లకు అందుబాటులో ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, బైరు శైలేందర్, కుమ్మరికుంట్ల వేణు, కొండపల్లి దిలీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జహీర్, పందిరి మల్లేష్, చెంచల నిఖిల్ నాయుడు, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, టైసన్, నిర్వహకులు ఉయ్యాల ప్రభు కుమార్, శ్రీకాంత్, ఎల్గూరి యాదగిరి, ఎల్గూరి బాలు వెంకన్న, కిరణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ క్యాలండర్ ను జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు, హిందీ మరియు ఉర్దూ పండితులు ఆయా భాషలలో విద్యార్థులను నిష్ణాతులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు గుంటి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస రావు, భాషా పండితులు, ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ట్రినిటీ స్కూల్ నందు,ముందస్తుగా ఘనంగా సంక్రాంతి వేడుకలు

- పిల్లలకు పండగల యొక్క ప్రాధాన్యతను తెలియజేయాలి

పాఠశాల ప్రిన్సిపల్ ముల్లంగి జాకబ్ రాజు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 9

మునగాల:మునగాల మండల కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలనందు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు రకరకాల రంగులతో ముగ్గులను వేశారు. సంక్రాంతి పండుగ ను ప్రతిబింబించే విధంగా, గ్రామీణ వాతావరణాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపే విధంగా ముగ్గులను వేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్డుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈసందర్భంగావిద్యార్డులమాతృ మూర్తులకు ఆటల పోటిలు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జాకబ్ రాజు , కరస్పాండెంట్ వనజ , ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# బూరుగడ్డ ఆలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

నీలగిరి వార్త హుజూర్ నగర్

రూరల్ మండల పరిధిలోని బూరుగడ్డశ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా 25వ రోజున ఉదయం శ్రీ గోదా అమ్మవారికి శ్రీ కృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి. తదుపరి పంచామృత అభిషేక కార్యక్రమం ఆరిగింపు మంగళ శాసనం. పాసురు తాత్పర్యం. తదుపరి అనంతరం దేవాలయం లో ఉదయం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది,తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. ఈ కార్యక్రమంలో:– ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు. పి.శ్రీనివాసచార్యులు. రంగా చార్యులు. శాండిల్య మహేష్ శర్మ. యరగానీ గురవయ్య. యరగానీ గోపాలం. మాడుగుల లింగయ్య. సోమిరెడ్డి. వెంకటరెడ్డి. కోటిరెడ్డి. విజయలక్ష్మి. అనసూర్య. పుష్పలత. నవిత. మరియు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,



# వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులుగా బుద్దా శ్రావణ్ కుమార్ గుప్త ప్రమాణ స్వీకారం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులుగా బుద్ధ శ్రీదేవి శ్రావణ్ కుమార్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం నాడు స్థానిక వాసవి మాత దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు గా బుద్ధా శ్రీదేవి శ్రవణ్ కుమార్ గుప్తా చేత ఐపి ఇలు తోట శ్యామ్ ప్రసాద్, సింగిరికొండ రవీందర్ లు ప్రమాణ స్వీకారం చేయించారు. వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి జూలకంటి నాగరాజు, ఆర్ఈసి బుద్ధా శ్రీనివాస్ గుప్తా, ఆర్ ఎస్ కలకోట అనిత, జేడీసి బుద్ధా భానుతేజ, పబ్బతి వేణుమాధవ్, గో సేవ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య , చల్లా నాగరాజు, ఐపీసీ మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 09:

మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ను కలిశారు. నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.వీలైనంత తొందరగా కళశాలల ను ఏర్పాటు చేయాలనీ కృష్ణ ఆదిత్య కు రిప్రెజెంటేషన్ ఇచ్చారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలి

- పేద విద్యార్థుల చదువుకు సహకారం చేస్తా
- మెడిసిన్ చదివే పేద విద్యార్థులకు ఉపకార వేతనం అందిస్తున్న.
- ఈ యల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్:భాస్కర్

**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 9:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు . కళాశాల ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు . కళాశాల స్థాయిలో ఇంటర్మీడియట్ దశ కీలకమన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ ఇతర ఉన్నత విద్య ప్రవేశ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న స్తోమత లేని పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయం అందిస్తానన్నారు. ఫౌండేషన్ ద్వారా జిల్లాలోని పలువురు విద్యార్థులకు మెడిసిన్ చదివే ఒదుకు ఆర్థిక ఉపకార వేతనం అందిస్తున్నట్లు తెలిపారు.

**కళాశాలకు వితరణ:**

నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రూపాయలు 40 వేల విలువగల మైక్ సెట్ ,సౌండ్ బాక్స్ లను ఫౌండేషన్ ద్వారా అందజేశా రు. కళాశాల లో నిర్వహించిన రంగోలి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కళాశాల లో బోరు వేయిస్తానని, పేదరికంతో ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు, పోటీ పరీక్షల కోసం కళాశాల లైబ్రరీకి తగిన పుస్తకాలు వితరణ చేస్తానని తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ వినియోగించుకునేందుకు తగిన ఏర్పాట్లను చేస్తానని, ప్రత్యేక గదులను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఈ ఎఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తదితరులు సర్పంచులు దామెర శోభ సహదేవ్, కడారి శ్రీశైలం యాదవ్, పెరికేటి రమేష్, ఈ ఎల్ బి ఫౌండేషన్ సభ్యులు తల్లోజు ప్రవీణ్ చారి నరేష్ పానగంటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఎల్ కె స్కూల్ నందు ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణం లోని భగత్ సింగ్ నగర్ లో గల ఎస్ ఎల్ కె పాఠశాల నందు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు రకరకాల రంగులతో ముగ్గులను వేశారు. సంక్రాంతి పండుగ ను ప్రతిబింబించే విధంగా, గ్రామీణ వాతావరణాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపే విధంగా ముగ్గులను వేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్దుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్దుల మాతృ మూర్తులకు ఆటల పోటిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, కరస్పాండెంట్ లగిశెట్టి త్యాగరాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# లిటిల్ ఫ్లవర్ స్కూల్ 21 వ, వార్షికోత్సవ వేడుకలు





- ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థుల ఉన్నతికై ఉపాధ్యాయులు కృషి చేస్తూ ప్రాథమిక స్థాయి నుండి విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే ఉత్తమ పౌరులుగా సమాజంలో ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేస్తారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ 21 సంవత్సరాలుగా విద్య అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. చిన్నారులతో పాఠశాలను సమర్ధవంతంగా నడిపిస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. విద్య మాత్రమే మానవ వికాసానికి దోహదపడుతుందని విద్య పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. ఈ పాఠశాలతో తనకు అనేక సంవత్సరాలుగా అనుబంధం ఉందని మీ అందరిని చూస్తే సంతోషంగా ఉందని తెలిపారు . అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ చెరుపల్లి రాజేష్ అధ్యక్ష ఉపన్యాసం చేయగా ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, దేవరకొండ మాజీ మార్కెట్ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, ఎంఈఓ మాతృనాయక్, దేవరకొండ సీఐ వెంకట రెడ్డి ,చైతన్య విద్యాలయం కరస్పాండెంట్ పులిజాల లక్ష్మీనారాయణ, దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి యూనస్, దేవరకొండ పట్టణ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ తాళ్ల శ్రీధర్ గౌడ్, దేవరకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వైయస్ కరుణాకర్, దేవరకొండ పట్టణ నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ రైసోద్దీన్, దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్, దేవరకొండ యూనియన్ బ్యాంక్ మేనేజర్ పున్న సంతోష్ కుమార్, దేవరకొండ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఎం. రాములు, దేవరకొండ పట్టణ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు చేరుపెల్లి జయలక్ష్మి, తో పాటు పాఠశాల ఉపాధ్యాయినీలు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హంసిణి డిజి స్కూల్ లో ముందస్తు సశీక్రాతి పండుగ సంబురాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గెలుపొందిన విద్యార్థినిలకు పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ బహుమతులు అందజేత రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో హంసిణి డిజి స్కూల్ లో ముందస్తు సశీక్రాతి పండుగను జరుపుకున్నారు. ఇశీదులో భాగంగా పిల్లలకు రంగోలి పోటీలను నిర్వహించగా పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అందమైన ముగ్గులను వేసి మన సంస్కృతి పండుగ విశిష్టతను తెలియజేశారు . ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిల్లలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆద్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

## - సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద నిరసన చేపట్టిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఏఐసిసి నాయకులు, పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని దూషిస్తూ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆద్వర్యంలో శుక్రవారం నాడు సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం కెటిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, చెవిటి వెంకన్న ఆదేశాల మేరకు కెటిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశామని చెప్పారు. కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటె కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కెటిఆర్ తన పద్ధతి మార్చుకోవాలని, లేనట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామస్థాయి నుండి నేడు ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల వేణు గోపాల్, నాగుల వాసు, కొండపల్లి దిలీప్ రెడ్డి, బొడ్డు సాయి, జావిద్ బేగ్, మాజీ కౌన్సిలర్లు జహీర్, మామిడి గౌరయ్య, గండూరి రమేష్, సుధాకర్, అశోక్, కోల నాగరాజు, సమీర్,పంతంగి దశరథ, గడ్డం వెంకన్న, ఆలేటి మాణిక్యం, సిరివెళ్ల శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో ఎరువుల దుకాణాల తనిఖీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ మాట్లాడుతు మండలంలో ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం మండలంలో 60 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేరకే ఎరువులను విక్రయించాలని డీలర్లకు సూచించారు.భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఎప్పటికప్పుడు సరఫరా కొనసాగుతుందని, రైతులు నానో యూరియా వాడకంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సతీష్ పాల్గొన్నారు.







# మునగాల పోలీస్ స్టేషన్ పరిధి నారాయణగూడెం గ్రామంలో బాధితులను పరామర్శించి, భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్

.- అధైర్యపడవద్దు.. పోలీసు అండగా ఉంది.- వేగంగా కేసు దర్యాప్తు చేసి చట్టపరంగా త్వరగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నాం.
.... నరసింహ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 9**

మునగాల: సర్పంచ్ ఎన్నికల సమయంలో నారాయణగూడెం గ్రామంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ వర్గం పై జరిగిన దాడి ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు బాధితుల ఇండ్లకు స్వయంగా వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు బాధితులతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం బలమైన కేసు నమోదు చేశామని దీనిలో 11 మంది నిందితులను చేర్చామని ఈ కేసును పారదర్శకంగా వేగంగా దర్యాప్తు చేసి త్వరితగతిన వారికి చట్టపరమైన శిక్షలు అమలయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం చాలా శక్తివంతమైనది చట్టంపై నమ్మకం ఉంచాలి అని కోరారు. గ్రామంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం గ్రామంలో పూర్తిస్థాయి నిగా ఉంచాం,ఎవరు అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. చట్టంపై నమ్మకంతో ఉండాలని కోరారు, ఎదురు దాడికి పాల్పడి కేసులపాలు కావద్దని సూచించారు. గ్రామంలో శాంతియుత వాతావరణం కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ధైర్యంగా రోజువారీ పనులు చేసుకోవాలి అని సూచించారు. గ్రామంలో అందుబాటులో ఉండాలని గ్రామంలో కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, నిరంతర పెట్రోలింగ్ చేయాలని స్థానిక ఎస్ఐ, సిఐ లకు సూచనలు చేశారు. నిదితులను 5 లక్షల రూపాయలకు బైండోవర్ చేయడం జరుగుతుంది అన్నారు. షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబల్, బబడుగు బలహీన వర్గాలు, మహిళలు, వృద్దుల రక్షణలో పోలీసు వేగంగా స్పందిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్పి గారి వెంట కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.





Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఎవర్ గ్రీన్ హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ఎవర్ గ్రీన్ హై స్కూల్ లో "సంక్రాంతి సంబరాలు "ఘనంగా నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాల పొంగల్లు, కోడి పందాలు బొమ్మలు, పతంగుల ప్రదర్శన, భోగి మంటలు, భోగి పండ్లు, హరిదాస్ మొదలైన పాత సాంప్రదాయాన్ని పాటిస్తూ నిర్వహించారు. కార్యక్రమం లో అధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు మరియా ప్రసాద్, వీ=ూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో కనుమరుగవుతున్న పాత సాంప్రదాయాన్ని ప్రదర్శించడం గొప్ప విషయమని చెప్పడం జరిగింది. వీూణూ ఎర్రయ్య, వీజూూ చలపతిరావు పాఠశాలలో ముగ్గుల పోటీలో వచ్చిన ప్రధమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎవర్ గ్రీన్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు...



# ఈనెల 20 న రైతుల కోసం సుపల పాదయాత్ర

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి నుంచి ఈనెల 20 న రైతుల కోసం సుపల పాదయాత్ర ను త్రిదండి చినజీయర్ స్వామి చేయనున్నారని తెలిపారు ప్రకృతి వైద్యులు రామచంద్రరావు. సిద్ధార్థ యోగ ఆశ్రమం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలుష్యం, విషరసాయనల వాడకం వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్న జీయర్ స్వామి పాదయాత్ర చేస్తారని ఆయన తెలిపారు.ముందుగా సిద్దార్థ ప్రకృతి ఆశ్రయం లో రైతుల కోసం సదస్సు ఏర్పాటు చేయనున్నామని సదస్సులో సంప్రదాయ వ్యవసాయ పరికరాల ప్రదర్శన తో పాటు 150 రకాల దేశవాలీ గింజల ప్రదర్శన,280 రకాల ఔషధ మొక్కల ప్రదర్శన ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.రెండు రాష్ట్రాల్లో రైతుల కోసం జరిగే పాదయాత్రలో పాల్గొనాలని ఆయన తెలిపారు..




# మంత్రి కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిసిన

**- రాంపూర్ సర్పంచ్ రడం భరత్ ,**
**సూర్య తండ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని రాంపూర్ గ్రామ సర్పంచ్ రడం భరత్ సూర్య తండ గ్రామ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి వారి గ్రామాలలో కొనసాగుతున్న ప్రతిపాదిత పలు కీలక అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా, సార్థకంగా చర్చించడం జరిగింది.గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల అభివృద్ధి, గ్రామీణ రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలను సర్పంచులు మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు.మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత శాఖల ద్వారా తగిన చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా సర్పంచులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఈ భేటీ రాంపూర్, సూర్య తండ గ్రామాల అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలిచిందని వారు తెలిపారు.ఈ సమావేశం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులకు మరింత వేగం వస్తుందనే విశ్వాసాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.



# ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పిల్లి నర్సింహులుకు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.360/CMRF-LOC/2026, Dated:09-01-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:08-01-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Pilli Narsimlu, S/O Mallaiah, H.No.6-24, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo MODS, Encephalopathy, AKI , Bicytopenia.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Pilli Narsimlu,
S/O Mallaiah,
H.No.6-24, RAJANNA SIRCILLA

# రేపటి నుంచి హజరత్ మాషూక్-ఎ-రబ్బాని 470వ దర్గా ఉత్సవాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రాంతంలో ఉన్న హజరత్ మాషూక్-ఎ-రబ్బాని 470వ దర్గా ఉత్సవాలను ఈ నెల 11, 12, 13 వ తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ షా జమాలుద్దీన్( ఖాలీద్ పాషా) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం దర్గావద్ద గల తన నివాసం లో ఉత్సవాల గోడపత్రికను ఆయన ఆవిష్కరిం చారు. అనంతరం పీఠాదిపాతి మాట్లాడుతూ జనవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు దర్గా పీఠాధిపతి నివాసంలో ఫాతిమాతో ఉరుఫ్ ఉత్సవాలు ప్రారంభమవుతాయని 12వ తేదీన రాత్రి 9 గంటలకు సందల్ సాని, ప్రత్యేక వేడుకలు నిర్వహించనున్నారు. 13వ తేదీన ఖురాన్ పఠనం అనంతరం హజ్రత్ సయ్యద్ షా హైదర్ ఇల్లాలుద్దీన్ ఖాద్రి జిలానీకి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని తెలిపారు.కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో పాటు జిల్లా అధికారులు సమన్వయంతో అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.



ఇందుకుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హజరత్ మాషూక్-ఎ-రబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి సయ్యద్ షా జమాలుద్దీన్ ( ఖాలీద్ పాషా) సయ్యద్ షా మోహిన్ ఉద్దీన్ హైమద్, భకతియార్ కదిరి ( హసీబ్ పాషా ) స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై ఉన్న దృష్టి పట్టణ ప్రజల సమస్యలపై లేకపాయె

**- మునిసిపల్ ఎన్నికల్లో ప్రలోభ పెట్టే అభ్యర్థులను ఓడించాలి.**
**- కలిసొచ్చే వామపక్ష సామాజిక శక్తులతో కలిసి ఎంసిపిఐ(యు) పోటీ.- ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోని పాలక పార్టీలు మున్సిపల్ ఎన్నికల ఓట్లు సీట్లు అధికారం కోసం మాత్రం ప్రత్యేక దృష్టి పెట్టి గెలవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమో పట్టణ ప్రజలు ఆలోచించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. డబ్బులు ఇతర ప్రలోభాలతో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) నర్సంపేట మున్సిపాలిటీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పాలకుల విధానాలతో వ్యవసాయం దివాలా తీసి గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని ఈ గ్రామంలో పట్టణాల్లో జనాభా పెరిగిపోతుందని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణ ప్రజలను ఆదుకోవడంలో పాలక పార్టీలు విఫలం అవుతున్నాయని, అందులో భాగంగా నర్సంపేట గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన వార్డుల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రభుత్వ అసైన్డ్ స్థలాల్లో పేదలు దశాబ్దాల తరబడి నివాస ముంటున్న రెగ్యులరైజ్ చేయకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతులు ఇంటి నెంబర్లు కావాలంటే అనేక ఇబ్బందులు పెడుతు న్నారని అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాలు పడితే చెరువులను తలపించేలా రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయని వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయించి ఖర్చు చేస్తున్నామని చెప్పుతున్న ఆచరణలో అవి ఎవరి జేబులు నిండుతున్నాయో అందరికీ తెలిసిందే అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరుగుతున్న వత్తాసు పలుకుతున్నారే తప్ప అడ్డుకునే పరిస్థితి లేదన్నారు. పైగా మాదన్నపేట నాగుర్లపల్లె ముతోజిపేట మహేశ్వరం రాజ పల్లె మరికొన్ని గ్రామాలను విలీనం చేసి ఆయా గ్రామాల ఉనికిని ప్రశ్నార్థకం చేశారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం వర్తించ కుండా చేసి ఆయా గ్రామాల ఉపాధిని కొల్లగొట్టారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ విలువలు కలిగి నీతి నిజాయితీగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించుకుంటే తప్ప అభివృద్ధికి బాటలు పడవని ఆ దిశలో ఎం సి పి ఐ (యు) కృషి చేస్తున్నదని కలిసి వచ్చే వామపక్ష సామాజిక శక్తులతో కలిసి పని చేసేందుకు ప్రయత్నిస్తుందని లేకపోతే ఒంటరిగానైనా పార్టీ ప్రభావం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య పట్టణ నాయకులు వీర్ల రాజు గడ్డం స్వరూప పుట్టపాక సునీత చామంతుల రతన్ పిట్టల యాకయ్య గడ్డం పవన్ బెజ్జంకి రాజేష్ విజయ రవి రమేష్ సదానందం పద్మ కుమారస్వామి తదితరులతోపాటు విలీన గ్రామాల, పట్టణ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# టైలరింగ్ శిక్షణతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు- మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మంది మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం- మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**
**జనవరి 9:**

శ్రీ మాతృ మహిళా మండలి, మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని 46, 47, 48 డివిజన్లకు చెందిన సుమారు 60 మంది మహిళలకు రెండు నెలలపాటు టిఆర్ఆర్ కాంప్లెక్స్‌లో విజయవంతంగా ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ఆర్థికంగా ఎదగాలని బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు అన్నారు. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా శుక్రవారం సారధి నగర్ లోని టిఆర్ఆర్ కాంప్లెక్స్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళలందరికీ ఉచిత భోజన సదుపాయంతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమానికి 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, తోట రామారావు లు ఉచితంగా కాంప్లెక్స్‌ను ఇవ్వడంతో పాటు మహిళలకు అవసరమైన అన్ని సౌకర్యాలు దగ్గరుండి ఏర్పాటు చేయడం హర్షణీయమని మాతృ శ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తోట రామారావు, కార్పొరేటర్ తోట గోవిందమ్మ లు మాట్లాడుతూ... టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ఇంట్లోని కుటుంబ సభ్యుల దుస్తులు కుట్టుకోవడంతో పాటు మహిళలకు సంబంధించిన జాకెట్లు, లంగాలు కుట్టడం ద్వారా కుటుంబానికి తోడ్పడగలరన్నారు. అదేవిధంగా మరింత శిక్షణ పొంది నైపుణ్యం పెంచుకుంటే ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగవచ్చని సూచించారు. ఒక మహిళ ఆర్థికంగా నిలబడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వతహాగా కుట్టుకున్న జాకెట్లు వేసుకుని రావడం సంతోషంగా ఉందన్నారు. డివిజన్లోని మహిళలు కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ఒక కుటుంబం గా ఐక్యతతో శిక్షణ పొందినందుకు అభినందనలు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయాలని, జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు స్పందించి వారికి సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా తోట రామారావు మాట్లాడుతూ.. తమ కుమారుడు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎస్ ఆర్థోపెడిక్ డాక్టర్‌గా పనిచేస్తున్నారని, అవసరమైన వారికి టిఆర్ఆర్ ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో మాస్టర్ ఆఫ్ సర్జన్ డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ ద్వారా ఉచిత వైద్య సదుపాయాలు అందిస్తామని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శ్రీ మాతృ మహిళా మండలి, మాతృశ్రీ ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఎస్.కె. జాస్మిన్ మాట్లాడుతూ.. రెండు నెలల పాటు 60 మంది మహిళలు ఉచితంగా టైలరింగ్ నేర్చుకున్నారని, ఈ నైపుణ్యంతో వారి కుటుంబాలను ఆర్థికంగా బలపరుచుకోవాలని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు ఉద్యోగం కావాలనుకుంటే తమను సంప్రదిస్తే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా ఉపాధికి తగిన శిక్షణ లేక ఇబ్బందులు పడుతున్న మాకు మాతృశ్రీ ఫౌండేషన్ ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడిందని, ఇంటి వద్దే ఉపాధి పొందే అవకాశం కలిగిందని తెలిపారు. ఇందుకు సహకరించిన బిఆర్ఎస్ నాయకులు తోట రామారావు, మాతృశ్రీ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. 46వ డివిజన్ నాయకులు కనకం భద్రయ్య, బొల్లెపల్లి విజయ్, ఆకుల సత్యం, జి. కృష్ణ నాయక్, తోట రమేష్ కుమార్, మాటేటి కిరణ్ లు మాట్లాడుతూ... తోట రామారావు కుటుంబం సర్వీస్ ఓరియెంటెడ్‌గా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, వరదల సమయంలోనూ, వేసవి సమయాలలో, ఆపద సమయాలలో బాధిత కుటుంబాలకు భోజనం, వైద్యం, ఆర్థిక సహాయాలు అందించిన కుటుంబమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఫౌండేషన్ సూపర్వైజర్ ఎండి. చాందిని, టైలరింగ్ టీచర్ ఎస్.కె. అరీషా, టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.



# జిల్లా జడ్జి రాజగోపాల్ ను కలసిన, టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) నేతలు

**- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని చక్రవర్తి ద్వారా తెలుసుకున్న జడ్జి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**
**జనవరి 9:**

జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుల అంశంలో నెలకొన్న అనిశ్చితిపై న్యాయ సహకారం అందించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్- హెచ్-2843) జిల్లా కమిటీ బృందం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి.రాజగోపాల్ ను ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి. రాజగోపాల్ కు ముందస్తు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ భేటీలో జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు మంజూరైన ఇండ్ల స్థలాల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర అనిశ్చితిని సృష్టిస్తున్నాయని జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్‌లో న్యాయ నిపుణులు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై చేసిన సూచనలు, సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ఉన్న న్యాయపరమైన అంశాలను వివరించి, జర్నలిస్టులకు చట్టపరమైన పరిరక్షణ కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి రాజగోపాల్, సుప్రీంకోర్టు తీర్పులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్ట పరిధిలో సాధ్యమైన న్యాయ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, కఠిన పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిలబడి వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అంతోటి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాస రావు, కుంభం రవి కుమార్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, సాపవత్ నాగరాజు, చిన్నంశెట్టి రాంబాబు, అమరబోయిన ఉపేందర్, కందరపోయిన నాగకృష్ణ, వంగ పుంగమ గౌడ్, కొండల్, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, రమేష్, గంటేల కుమార్, మందడపు మనోహర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# 12న నూరేళ్ల అరుణ కేతనం ఆవిష్కరణఅతిథిగా హాజరుకానున్న సుద్దాల అశోక్ తేజ, కూనంనేని

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 9:**

భారత కమ్యూనిస్టు శత వసంత ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని ప్రత్యేక కవితా సంచిక నూరేళ్ల అరుణ కేతనంను ఈనెల 12న ఆవిష్కరించనున్నట్లు కమిటీ బాధ్యులు లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. కవితా సంచిక ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ప్రముఖ అభ్యుదయ, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. కవితా సంచిక ఆవిష్కరణకు సంబంధించి శుక్రవారం ఏఐటియుసి కార్యాలయంలో శింగు నర్సింహారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని అభ్యుదయ రచయితల నుంచి రచనలను ఆహ్వానించామని వంద మంది కవులు తమ రచనలను పంపించారని పరిశీలన అనంతరం వాటిని అరుణ కేతనంలో ముద్రించడం జరిగిందన్నారు. 12న ఉదయం 10 గంటలకు ఖమ్మం డిపిఆర్సి భవనంలో కవి సమ్మేళనం జరుగుతుందని సమ్మేళనంలో పుస్తకావిష్కరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో -నవచేతన విజ్ఞాన సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఖమ్మం జిల్లాకు చెందిన కవులు





మువ్వా శ్రీనివాసరావు, రౌతు రవి, కొంపల్లి రామయ్య, రవి మారుత్, ప్రసేన్, సీతారామ్, ఐవి రమణారావు తదితరుల పాల్గొంటారని లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, ఐజెయు జిలా -అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, శింగు నర్సింహారావు, సిహెచ్ సీతామహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ నిర్వహణ తీరు పట్ల కలెక్టర్ ఆగ్రహం

- ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించిన కలెక్టర్.
- కిచెన్, స్టోర్ రూమ్ లో అపరిశుభ్ర వాతావరణం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో హాస్టల్ నిర్వహణ తీరు పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం సంగెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ లోని మరుగుదొడ్లు, కిచెన్, స్టోర్ రూమ్ లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి నిర్వహణ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ విద్యాలయం లో ఆకస్మికంగా తనిఖీ చేసిన క్రమం లో మొత్తం 19 టాయిలెట్స్ కు గాను 5 టాయిలెట్ లలో పైప్ లైన్ లు మూసుకుపోవడం (బ్లాక్ కావడం).వాటికి మరమత్తు పనులు చేపట్టకపోవడం, కిచెన్ రూమ్ అపరిశుభ్ర వాతావరణం లో నిర్వహిస్తుండడం, నిత్యావసర సరుకులు భద్ర పరుచు స్టోర్ రూమ్ శుభ్రం గా లేకపోవడం, వంట చేయు సిబ్బంది విద్యార్థినులతో అమర్యాదగా ప్రవర్తించడం, సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్ హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్ (ప్రిన్సిపాల్ ) కు షోకాజ్ నోటీసు జారీ చేయడం తో



పాటు వంట చేయు సిబ్బంది పై చాలా ఫిర్యాదులు ఉన్నాయని వెంటనే అట్టి ముగ్గురు వంట సిబ్బందిని తొలగించి వారి స్థానం లో కొత్త వారిని నియమించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భం గా కలెక్టర్ వెంట జిల్లా బి సి సంక్షేమ అధికారి పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ హక్కును బిక్షగా మారుస్తున్న ప్రభుత్వాలు

- విశ్రాంత జీవితం విషాదంగా మార్చవద్దు - పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం
- రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర సంఘ నేతలు సీతారామయ్య. శరత్ ల ఆవేదన

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 9:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కును భిక్షగా మారుస్తున్నాయని, ఫలితంగా విశ్రాంతి ఉద్యోగుల జీవితాలు విషాదంగా మారుతున్నాయని రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల సంఘ నాయకులు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సమస్యల రాష్ట్ర అధ్యక్షులు రావెళ్ల ప్రధాన కార్యదర్శి ఏర్ణ భారతి కళ్యాణ మండపంలో పైడిపల్లి శరత్ లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక స్వర్ణ భారతి లో ఆ సంఘ అధ్యక్షులు మేదరమెట్ల సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల సదస్సులో వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి వెన్నుముకలాగా ఉన్నా ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఆవేదనను కలిగిస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘ ప్రాతినిధ్యాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ముఖ్యంగా 2024 మార్చి నుండి రిటైర్ అయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని లేనిచో ప్రత్యక్ష ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం కన్నా కొన్ని విషయాలలో ప్రజాస్వామ్య హితంగా ఉన్నదని కానీ ఆర్థిక సమస్యల పరిష్కారంలో అంతులేని జాప్యం జరుగుతున్నదని అనేక పర్యాయాలు ముఖ్యమంత్రితో మాట్లాడేమని వేచి చూసే ధోరణి ఇప్పటివరకు అవలంబించామని జేఏసీ త్వరలో కార్యచరణ ప్రకటిస్తుందని తెలిపారు. జిల్లా లిప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల జీవితం విషాదంగా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానం సరికాదని ఇప్పటికే




ఆర్థిక ప్రయోజనాలు అనగా చాలామంది చనిపోయారని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కనీసం రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను పాటించి రాజ్యాంగ ధర్మాన్ని కాపాడాలని కాలయాపర చేస్తే దాని పర్యవసానం మరొక విధంగా ఉంటుందని తెలిపారు.టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షులు వెస్లీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు జిల్లా అధ్య క్షులు మైస నాగయ్య. డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఖమ్మం జిల్లా ట్రెజరీ అధికారి వై శ్రీనివాస్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ పాల్గొన్న ఈ సదస్సులో 1200 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సదస్సులో సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా లోని సత్తుపల్లి పెనుబల్లి కల్లూరు తల్లాడ వైరా మధిర ఎర్రిపాలెం నేలకొండపల్లి కూసుమంచి ఖమ్మం నగరంలోని నాలుగు శాఖలు పాల్గొన్నారు. జిల్లా నాయకులు ఆర్ వెంకటనారాయణ ఎస్ పూర్ణచంద్రరావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి జనార్ధన్ లక్ష్మీపతిరావు కాజా మైనది జానయ్య కృష్ణారెడ్డి రఘుపతి రెడ్డి బి ఉపేందర్ రావ్ సి బాబురావు రామ్మోహన్ రావు వజ్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరడమే మనందరి లక్ష్యం






- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే మనందరి లక్ష్యంగా మార్చుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపు నిచ్చారు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకోని నగర ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలతో పాటు హెల్మెట్ ప్రాదాన్యతపై అవగాహన కల్పించడం కోసం వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో బైక్ ర్యాలీని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి ర్యాలీ ప్రారంభించిన అనంతరం పోలీస్ కమిషనర్ సైతం అధికారులు, సిబ్బందితో కలసి హెల్మట్లను ధరించి బైక్ ర్యాలీ పాల్గోన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన హన్మకొండ చౌరస్తా, ములుగు రోడ్, యం.జి.యం, పోచమ్మ మైదానంలోని ఎస్.ఆర్ కళాశాల వరకు కొనసాగింది. అనంతరం విధ్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్య మారిందని, ముఖ్యంగా ఈ ప్రమాదాలు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడమే కారణరమవుతోందని. ప్రధానం హత్యలు కన్నా రోడ్డు ప్రమాదాల కారణంగా మరణించిన వారి సంఖ్య అధికమని. పోలీసులు, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపడితే కొద్ది వరకు రోడ్డు ప్రమాదాలను నివారించగలం కాని వాహనదారులు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అవలంబిస్తే ప్రస్తుతం జరిగే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టగలమని, గత ఏడాది వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన రొడ్డు ప్రమాదాల కారణంగా 450కు పైగా మృత్యువాత పడ్డారని, అలాగే తోమ్మిడి లక్షల మంది వాహనదారులకు హెల్మెట్ ధరించని కారణంగా జరిమానాలు విధించడం జరిగిందని. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపటం కారణంగా వాహదారునితో పాటు ఇతరులు సైతం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని. ప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించాలని, మైనర్లను వాహనాలను అందజేయవద్దని, కారు నడిపే సమయంలో తప్పని సరిగా సీట్ బెల్ట్ ధరించడంతో ఇతర ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా మీ ఇండ్లకు చేరుకోవాలని, రోడ్డు భద్రతతో పాటు, ప్రస్తుత రోజుల్లో మత్తుపదార్థాల, సైబర్ నేరాలు సైతం ప్రస్తుతం మనందరి ముందు పెద్ద సమస్యని, యువత మత్తు పదార్థాల జోలికి పోవద్దని, వాటిని వినియోగించడం ద్వారా భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, ఎవరైనా మట్టు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన పోలీసులకు సమచారం ఇవ్వాలని, అలాగే సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తం వుందాలని, తప్పుడు ప్రకటనలు, ఉచితాలు, ఉద్యోగాలు, లక్కీడ్రా, డిజిటల్ అరెస్టులను ప్రజలు నమ్మవద్దని, ఎవరైన సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 నంబర్కు సమచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, వరంగల్ ఏ.ఎస్పీ శుభం, అదనపు డిసిపిలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, సురేష్ కుమార్, ఏసిపి సత్యనారయణ,ప్రశాంత్ రెడ్డి, సురేంద్ర,నాగయ్య, జాన్ నర్సింహులతో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న,సుజాతతో పాటు నగరానికి చెందిన ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, స్థానిక యువత ఈ ర్యాలీ ఉత్సహంగా పాల్గోన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన.పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం నడిగూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సేవలు సులభంగా, సమయానుకూలంగా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఆర్ట్స్ కళాశాలలో సంక్రాంతి- ముగ్గుల సంబరాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం సాంస్కృతిక విభాగం, ఐ క్యు ఏసి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి తెలుగింటి ముందర లొంగిల్లలో ముగ్గులు వేయడం తరతరాలుగా వస్తున్న గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ రోజున వేసే రంగురంగుల ముగ్గులు కుటుంబ సభ్యుల మధ్య, సమాజంలో మానవ సంబంధాలను మరింత బలపరుస్తాయని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా కలగలిసివుంటాయని ఆమె అన్నారు.నేటి తరం విద్యార్థుల్లో సంప్రదాయ కళలపై ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం కళాశాలలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సాంస్కృతిక విభాగం అధికారులు డాక్టర్ సునీత, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుచరిత, డాక్టర్ శ్రీలత, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ చందర్, పుల్ల రమేష్, ఐ క్యు ఏసి అధికారులు డాక్టర్ అంజన్ రావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలపై నల్ల బ్యాడ్జిలతో నిరసన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సనుగులలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల టెట్ పరీక్షను ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపుని ఇవ్వాలని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేషించి ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యోగంలో కొనసాగుతూ ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉపాధ్యాయులు టెట్ పాసైతేనే ఉద్యోగంలో కొనసాగాలని అనడం బాదాకరమని అన్నారుకావున టెట్ మినహాయింపును ఇస్తూ సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని నెప్ 2020ని రద్దు చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను సి.ఆర్.పీ లను రెగ్యులరైజ్ చేయాలని పెండింగ్ డి.ఏ లు మంజూరు చేసి పి.ఆర్.సి ని అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ. కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మా, నవ్య. మాదవి లు పాల్గొన్నారు.




## వివేకనందుని మాటబిఏబీవీపీ బాట

- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్లారెడ్డి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ అనిల్ రెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రపంచంలోనే భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి,ప్రపంచ వేదికగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు నిలబెట్టిన వ్యక్తి అని అన్నారు.వివేకానంద యువతకు ఎంతో ఆదర్శమని అందుకే జనవరి 12వ రోజున అతని జన్మదిన సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం జరుపుకుం టారని, యువతకంతా ఒక దిక్సూచి మరియు ఆదర్శమని అన్నారు. స్వామి వివేకానంద ఇనుప కండరాలు ఒక్కు నరాలు వజ్ర సంకల్పం కలిగిన కలిగిన వంద మంది యువకులను ఇస్తే దేశ భవిష్యత్తు మారుస్తా అన్న వ్యక్తి అని,యువత సన్మార్గంలో మంచి బాటలో నడిచి మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి దేశాన్ని ప్రపంచ స్థాయిలో విశ్వగురు స్థానంలో కోరుకున్న వ్యక్తి వివేకానంద అని అన్నారు.ఈ కార్యక్రమంలో తులసి గారు, వంశీ, జాషువా మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కుఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితివినతి పత్రం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ జిల్లా నగరపాలక సంస్థలో ఎస్టీ రిజర్వేషన్ పెంచాలని నగరపాలక సంస్థలో ఆరు ఎస్టి డివిజన్లుగా ఏర్పాటు చేసి ఎస్టీ రిజర్వేషన్ ప్రకారం నగరపాలక సంస్థలో 66 డివిజన్లు ఏర్పాటు చేసినందుకు ఆరు డివిజన్లను ఎస్టీలకు కేటాయించాలని కోరుతున్నాం, కరీంనగర్ నగరపాలక సంస్థలో ఒక్క డివిజన్లో మాత్రమే ఎస్టీ అభ్యర్థికి కేటాయించారు ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ఉన్నందున రిజర్వేషన్లు సవరణ చేసి గిరిజనులకు స్థానిక ఎన్నికల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించాలి. గిరిజనులను తక్కువ సంఖ్యలో చూపించినందువల్ల గిరిజనులకు రిజర్వేషన్లు పొందలేకపోతున్నారు. నగరపాలక సంస్థ లో 66 డివిజన్లలో ఆరు డివిజన్లు ఎస్టీ రిజర్వుడ్ గా కేటాయించి గిరిజనులకు సరైన న్యాయం చేయాలని 10 శాతం రిజర్వేషన్లు నగరపాలక సంస్థలో అమలు చేయాలని ఎస్టీ రిజర్వేషన్ లేక ఇప్పటికే గిరిజనులు అనేక ఇబ్బందులు గురవుతున్నాం, కరీంనగర్ కార్పొరేషన్ లో ఆరు స్థానాలు కేటాయించాలని ఎరుకల హక్కులపోరాట సమితి ద్వారా వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. వినతి పత్రం అందజేసిన వారిలో మానుపాటి రవి ఎరుకల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బిజిలి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి. సహజ కార్యదర్శి బిజిలి శ్యామ్. బిజిలి శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కట్ట రాజు కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా

**- నిర్వహించబడిన నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఆత్మీయ సమ్మేళనం..**

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

ఈరోజు లింగంపేట్ మండల కేంద్రం లోని జిఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు మరియు వార్డు సభ్యులతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు..ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని 176 గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిపి 5000 మందికి పైగా భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి ఘన స్వాగతం పలికారు.కార్యక్రమ ప్రారంభంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మరియు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. సర్పంచ్ లు అందరూ తమ విధులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు మరియు వార్డు సభ్యులు పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు.. సర్పంచ్ ల విధి నిర్వహణలో వారికి పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వాలని, అదేవిధంగా మహిళా సర్పంచ్ ల స్థానంలో కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోకుండా, మహిళా సర్పంచ్ లు ముందుండి వారి యొక్క విధులు నిర్వహించాలని చెప్పారు..గత ప్రభుత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అయ్యిందని.. ఇప్పుడు మనం అందరం కలిసి పునర్నిర్మాణం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేదుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు..ప్రతీ గ్రామంలో రోడ్లు, డ్రైనేజిలు, వీధి దీపాలు,త్రాగు నీరు, ప్రాథమిక ఆరోగ్యం మరియు ఇతర మౌలిక సదుపాయల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుదామని అన్నారు..ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలి! నెలకు రెండు సార్లు ప్రభుత్వ పాఠశాలల్లో జీపీ పాలకవర్గం మొత్తం వెళ్లి మధ్యాహ్నం భోజనం చేయాలని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు..గ్రామాల అభివృద్ధికి సంబంధించి ప్రతీ సర్పంచ్ కు తాను పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు.. నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం తన ఆశయం అని పేర్కొన్నారు..అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. .సర్పంచ్ లు హుందాగా వ్యవహరించాలని, పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలని, గ్రామ అభివృద్ధిలో అందరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు..గ్రామ అభివృద్దే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేస్తూ,మంచి పేరు ప్రఖ్యాతులు ఘడిస్తూ, గ్రామ ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోవాలని ఆశా భావం వ్యక్తం చేశారు..అదేవిధంగా సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు, గౌరవం ఉంటుందని.. కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేస్తూకాంగ్రెస్ పార్టీ అంటే డిసిప్లిన్డ డిసిప్లిన్ అంటే కాంగ్రెస్ అని అన్నారు. 209 గ్రామ పంచాయతీల్లో 176 చోట్ల కాంగ్రెస్ జెండా ఎగిరిందని, ఇది మాటల విజయం కాదని, ప్రజల తీర్పు, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 46 సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికై చరిత్ర సృష్టించామని.ఈ ఫలితాలతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితమైనదని సంతోషం వ్యక్తం చేశారు..ఇదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ మరియు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇంతకంటే మంచి ఫలితాలను సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహుమతిగా అందించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు..ఈ కార్యక్రమంలో 8 మండలాల అధ్యక్షులు, ఏఎంసి చైర్మన్ లు,పార్టీ సీనియర్ నాయకులు, నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఎల్లారెడ్డిలో వైశ్య సంఘం పట్టాభిషేకం : భారీ కార్యవర్గంతో రేపు "సిద్ది శ్రీధర్" టీం ప్రమాణ స్వీకారం!

**ఎల్లారెడ్డి (నీలగిరి వార్త ప్రతినిధి):**

ఎల్లారెడ్డి పట్టణ వైశ్య చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ఎల్లారెడ్డి వైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సిద్ది శ్రీధర్ నేతృత్వంలోని భారీ కార్యవర్గం రేపు (శనివారం) ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈ వేడుకకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి.అట్టహాసంగా ప్రమాణ స్వీకార మహోత్సవంరేపు శనివారం మధ్యాహ్నం 2:00 గంటలకు స్థానిక ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వేడుకకు రాష్ట్ర స్థాయి నేతలతో పాటు, ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ వైశ్య నాయకులు భారీ సంఖ్యలో హాజరుకానున్నారు.యువతకు పెద్దపీటఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సిద్ది శ్రీధర్ మాట్లాడుతూ.. సమాజ సేవలో యువత పాత్ర కీలకమని భావించి, ఈసారి కార్యవర్గంలో యువతకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అందరినీ కలుపుకొని వైశ్య సామాజిక వర్గ అభివృద్ధికి, అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమ వివరాలు: వేదిక: ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్, ఎల్లారెడ్డి. సమయం: రేపు శనివారం, మధ్యాహ్నం 2:00 గంటలకు. ముఖ్య అతిథులు: రాష్ట్ర మరియు ఉమ్మడి జిల్లా వైశ్య ప్రముఖులు.వైశ్య బంధువులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘ ప్రతినిధులు కోరుతున్నారు.



# అట్టహాసంగా 3వ పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మూడు రోజులుజరగనున్న మ్యాచ్ లు ఉత్సాహంగా పాల్గొన్న పటేల్ యువత ముఖ్యఅతిథిగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య రాష్ట్ర వ్యాప్త పటేల్ క్రికెట్ 3వ ప్రీమియర్ లీగ్ పటేల్ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో హట్టహాసంగా ప్రారంభం అయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య హాజరయ్యి క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 50 టీంలు నమోదు చేసుకున్నారని తెలిపారు. కావున యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గెలుపొందిన విజేతలకు మూడవ రోజున బహుమతి ప్రదానం అందిస్తున్నట్లు తెలిపారు.మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులను ఒక్కతాటిపైకి తేవడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహించడం వల్ల యువతలో చైతన్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక ప్రెసిడెంట్ పొలాస నరేందర్,కౌన్సిలర్





మారం కుమార్, మున్నూరు కాపు సత్రం డైరెక్టర్ కూరగాయల్ మల్లేశం,తడగొండ



మాజీ సర్పంచ్ చందం రమేష్, సంపత్ కుమార్,మడ్లపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కామారెడ్డిలో వైభవంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి 'ఆత్మార్పణ దినోత్సవ' బ్రోచర్ ఆవిష్కరణ

**నీలగిరివార్త జిల్లా ప్రతినిధి :**

కామారెడ్డి పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి 'ఆత్మార్పణ దినోత్సవం' (యుగాది) వేడుకలకు సంబంధించిన గోడపత్రికను (బ్రోచర్) పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ మొగిలిపల్లి భూమేష్ గుప్తా ఘనంగా ఆవిష్కరించారు.ప్రణాళికాబద్ధంగా వేడుకల నిర్వహణఅనంతరం జరిగిన కార్యవర్గ సమావేశంలో భూమేష్ గుప్తా మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం, ఆర్య వైశ్యుల ఆత్మగౌరవం కోసం అమ్మవారు చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆత్మార్పణ దినోత్సవాన్ని పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. సమావేశంలోని ముఖ్య అంశాలు & తీర్మానాలు:సమావేశంలో సభ్యులతో చర్చించి పలు కీలక నిర్ణయాలను ఏకగ్రీవంగా తీర్మానించారు: వేడుకల నిర్వహణ: అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం రోజున పట్టణంలో ప్రత్యేక పూజలు, శాంతి హోమాలు నిర్వహించాలని నిర్ణయించారు. సామాజిక కార్యక్రమాలు: ఈ సందర్భంగా పేదలకు అన్నదానం మరియు వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు.



ఐక్యతకు పిలుపు: పట్టణంలోని ఆర్య వైశ్య కుల బాంధవులందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘాభివృద్ధి: సంఘం బలోపేతానికి మరియు భవిష్యత్ కార్యక్రమాలకు సంబంధించి పలు సూచనలను ఆమోదించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్తలు మరియు సంఘ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 15 రోజుల ఆదాయం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రూ.1,15,17,894/- నగదు రూపం లో ఆదాయం మిశ్రమ బంగారం 32 గ్రాములు మిశ్రమ వెండి 3 కిలోల 100 గ్రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 15 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.రూ.1,15,17,894/- నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా,మిశ్రమ బంగారం 32 గ్రాములు,మిశ్రమ వెండి 3 కిలోల 100 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు.ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈఓ రమాదేవి కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి ఆలయ ఇన్‌చార్జ్ ఏఆర్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ఏఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు అధికారులు, పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.







# ఈ నెల 21న కోడెల పంపిణీచిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఈ నెల 21వ తేదీన వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 300 కోడెలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారుఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో ఈ నెల 21 వ తేదీన (బుధవారం) ఉదయం 09.00 గంటలలోగా వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకంతో రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని, వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు



తీసుకుంటామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.

# విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహన

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పై జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాసిం సాహిబ్ అవగాహన కల్పించారు. పాఠశాలలో శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు నియమాలను వివరిస్తు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాసిం సాహిబ్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుండి 31 వరకు జరుగుతున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలకు విద్యార్థులకు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనం దారులు హెల్మెట్, కార్ల యజమానులు సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను గంట సమయంలోపు ఆసుపత్రిలో చేర్పించేలా చొరవ తీసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుడ్ సమర్టియన్ పథకం ద్వారా 25వేల రూపాయల నగదు బహుమతిగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, పి.ఆర్ఓ దయాకర్, రవీందర్, జీవన్ పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వేములవాడలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు













**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సంక్రాంతి పర్వదినంని పురస్కరించుకొని శిశు మందిర్ వేములవాడలో విద్యార్థుల రంగవల్లులు గాలిపటాలు ఆటలతో వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి పాఠశాల సమితి కార్యదర్శి గర్షకుర్తి వెంకటేశ్వర్లు మరియు పాఠశాల కార్యదర్శి మోటూరి మధు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల సమితి కార్యదర్శి వెంకన్న మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం వలన దక్షిణాయనం నుండి ఉత్తరాయణం వస్తుందని ఈ పండగలో ఆవుపేడతో కల్లాపి చల్లి ముగ్గులు వేయడం ద్వారా క్రిమి కీటకాలు రాకుండా,చీమలకి ఆహారాన్ని వేయడం మరియు పాలు పొంగడం మంచిదని వివరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల కార్యదర్శి మధు మాట్లాడుతూ సంక్రాంతి అంటే కాంతి అందించ బడుతుందని భూమిపై బ్రతికున్న ప్రతి జీవ రాశికి సూర్యరష్మి అవసరం అని వివరించడం జరిగింది. ఈ చలికాలంలో నువ్వులు, బెల్లంతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. పాఠశాల ప్రధాన ఆచార్య మాట్లాడుతూ సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించడం వలన చలి ఎక్కువగా ఉంటుందని, కాబట్టి నువ్వులు, బెల్లం తో చేసిన ఆహారం తినడం వల్ల శరీరానికి వేడి కలిగి ఆరోగ్యంగా ఉంటారని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంక్రాంతి పండుగ గురించి ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, మాతృమూర్తులకు మరియు గాలిపటాలు ఎగరవేయడంలో గెలుపొందిన విద్యార్థులకు పెద్దలచే బహుమతులు ఇవ్వడం జరిగింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చివరగా నువ్వులు, బెల్లంతో చేసిన ప్రసాదాన్ని విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శులు, పోషకులు, విద్యార్థినీ విద్యార్థులు, ఆచార్యులు మరియు మాతాజీలు పాల్గొన్నారు అని పాఠశాల ప్రధానాచార్యులు మ్యాన రాంప్రసాద్ తెలిపారు గాలిపటం పోటీలలో 9 వ తరగతికి చెందిన చిలుక మన్విత్ మొదటి బహుమతి గెలుపొందారు పాఠశాల కార్యదర్శి మోటూరి మదు చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది.

# అవంతిలో సంక్రాంతి సంబరాలు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి సంబరాలు పండుగకు ముందే ప్రారంభమయ్యాయి. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల నిర్వాహకులు కళాశాలల్లో సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం బర్కత్పురలోని అవంతి కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంప్రదాయ దుస్తుల్లో చూడముచ్చటగా ఉన్న విద్యార్థులు.. అంద మైన రంగవల్లులు, భోగి మంటలు, పొంగలి తయారు, డూడూ బసవన్నల కోలాహలంతో ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ మనకు ఎంతో ప్రధానమైందని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం.శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. విద్యార్థులు, యువతకు దేశ సంస్కృతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశేష ఆచార సంస్కృతులు నెలకొన్న దేశంలో జన్మించినందుకు ప్రతి ఒక్కరూ ఎంతో గర్వపడాలనిచెప్పారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేందుకు సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మన పండగల వెనుక ఉండే రహస్యాలు తెలుసుకునేందుకు అందరూ ప్రయత్నించాలన్నారు. భవిష్యత్ తరాలకు మన పండుగల విశిష్టతను తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విదేశీయులు సైతం అనుసరిస్తున్న మన దేశ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.



ఈసందర్భంగా వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఓయు కామర్స్ విభాగం హెచ్డి ప్రొఫెసర్ ప్యాట్రిక్స్, బ్రహ్మకుమారీస్ డాక్టర్ శ్రీలత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జయప్రద, ప్రొఫెసర్ రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న విప్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు..రానున్న ఎన్నికల్లో ఏకాభిప్రాయంతో సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెప్పారు..28 వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు..వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి అవకాశం ఇవ్వాలని ప్రజలను ప్రతి ఒక్కరు కోరాలని తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం గతఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు..రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎక కాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు..దేశంలోని ఏ రాష్ట్రంలో ఏక కాలంలో రుణమాఫీ చేసిన దాకలలు లేవని తెలిపారు..గతంలో బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని కోరారుగత 50 సంవత్సరాలుగా వేములవాడ పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయి,గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి కేవలం రంగు రంగుల వీడియోల్లో మాత్రమే చేపట్టారని ఆనాడు కేసీఆర్ రాజన్న తంతల మీద మాట్లాడుతూ నా లగ్గం ఇక్కడే అయ్యింది ఏటా 100 కోట్లు ఇస్తానని రాజన్న భక్తులను మోసం చేసిందన్నారు..కాని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు..ఆనాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాజన్న ఆలయ అభివృద్ధి పట్టణ అభివృద్ధి రెండు కళ్లలా ముందుకు పోతున్నాం అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని వేములవాడలో ఎమ్మెల్యే గా మీ బిడ్డగా ఉన్నానని నాకు చెయ్యి తిరిగే వారిని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించి వేములవాడ మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి వేములవాడ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు 2015 సంవత్సరంలో తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి వదిలేశారని కానీ పలు సందర్భంల్లో మూడవ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయినట్లు వీడియోలు తీసుకొని ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు..ప్రజా పాలన ఏర్పడిన తర్వాత మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం అయ్యాయని త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు..పట్టణంలో సుమారు 2000 మంది అడుగు జాగా లేని ప్రజలకు స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు..10 కోట్లతో మురుగు నీరు గుడి చేరవు,మూలవాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం అన్నారు..రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్న క్రమంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు







దర్శనాలకు ఏర్పాట్లు చేస్తే కొందరు భక్తులు వస్తారా అని మాట్లాడారని కానీ నేడు గత 3 నెలలుగా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్నారని తెలిపారు..వేములవాడ ను పర్యటక రంగంలో అభివృద్ధి చేస్తున్నాని మొన్నటి రోజున గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు కోసం 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే నాంపల్లి లో రోప్ వే,ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేస్తామన్నారు..రాజన్న ఆలయ అభివృద్ధి పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని మంత్రులు త్వరలోనే వేములవాడ వచ్చి పనులను పర్యవేశిస్తరని తెలిపారు పట్టణంలో 42 కుల సంఘాలకు సుమారు 6 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు మీ ఎన్నికల్లో మీ గెలుపు కోసం కష్టపడుతానని తెలిపారు వెనుకబడిన వేములవాడను అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు..ఎన్నికల్లో సమిష్టిగా పని చేసి ప్రతి పక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# నర్సింగాపూర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని నర్సింగాపూర్ గ్రామ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రభాకర్ రిటైర్మెంట్ సందర్భంగా బోయినపల్లి పోస్ట్ ఆఫీస్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు వారికి శాలువ తో సత్కరించారు ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీర్ శేఖర్ మల్లేశం మరియు ఎస్పిఎం రాజు బోయినపల్లి పోస్ట్ ఆఫీస్ పరిధిలో వట్టేంల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎగుర్ల రాజు ఫాజుల్ నగర్ గొడుగు శ్రీకాంత్ నూకలమర్రి గూగులోతు తిరుపతి తడగొండ కట్ట కిరణ్ కోదురుపాక కుమారస్వామి విలాసాగర్ అజయ్ వర్ధవెల్లి భూంరావు మరియు ఏబిపిఎం లు మారుతి నాగభూషణం తడక రాజు యమున నీరజ్ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి పట్టణంలో దోపిడీ దొంగల బీభత్సం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు.. ఏకంగా ఐదు దుకాణాల్లో చోరీలకు పాల్పడడం కలకలం సృష్టిస్తోంది. జిల్లాలో చోరీల కట్టడికి పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం కనిపించడంలేదు. దొంగలు తరచూ ఎక్కడో ఒకచోట చోరీలకు పాల్పడుతున్నారు.కామారెడ్డి పట్టణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత దుండగులు ఏకంగా ఐదు దుకాణాలలో చోరీకి పాల్పడ్డారు. పట్టణంలోని భగత్ సింగ్ నగర్‌లో జిరాక్స్ షాప్, ఆన్‌లైన్, బ్యాంగిల్ స్టోర్‌తో పాటు కొత్త బస్టాండ్ ఏరియాలోని ప్రియా డీలక్స్ రోడ్డులో రెండు మొబైల్ దుకాణాల షట్టర్లను పగులగట్టి భారీగా నగదు, వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ ఐదు దుకాణాల్లో సుమారు రూ.5 లక్షల వరకు నగదు, వివిధ వస్తువులు దుండగులు ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఎప్పటిలాగే బాధిత షాపుల యజమానులు దుకాణాలకు వెళ్లగా షట్లర్లు పగులగొట్టి ఉండడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.




# కార్మిక సంఘాలను గుర్తించాలి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని హెచ్.ఎం.ఎస్ నాయకురాలు మౌనిక మేనేజర్ శ్రీ రామరాజుకు వినతిపత్రం అందజేశారు. గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి ముగిసిందని 2023 సంవత్సంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన కార్మిక సంఘం కాలపరిమితిని రెండు సంవత్సరాలకు మాత్రమే పరిమితం అని అన్నారు. సింగరేణి సంస్థ తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని లేని యెడల ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించి కార్మిక సమస్యల పై చర్చించే అవకాశం ఇవ్వాలని అధికారిక సమావేశాలకు అన్ని సంఘాలను ఆహ్వానించి చర్చించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వెల్ది సుదర్శన్, బెడ్డల విజయ్ కుమార్, పుల్లూరి మహేష్ పాల్గొన్నారు.



# కొత్త ట్రాన్స్ఫార్మరమును ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి పైడిమెట్ట ఎత్తి పోతల పథకం పంపు హౌస్ వద్ద ఎమ్మెల్యే కృషితో కలెక్టర్ చొరవతో ఏర్పడ్డ 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గతం లో ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన సంగతి రైతులకు తెలిసిందే. స్కీమ్ అధ్యక్షులు రామచంద్రం వినతి మేరకు ఎమ్మెల్య సమస్య పరిష్కారం కొరకు కలెక్టర్ ను సంప్రదించి ట్రాన్ఫార్మర్ కొరకు కృషి చేసారు. శుక్రవారం ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే ముప్పిడి ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు స్కీమ్ అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం, గన్నిన సత్తిబాబు, కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ కొప్పాకు జవహర్ తదితరులు పాల్గోన్నారు. రైతుల సాగునీరు కి ఇబ్బంది ఉండదని అన్నారు.



# క్షయ వ్యాధి నిర్మూలనను కు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హారిక గుప్తా మరియు డాక్టర్ ఆలీ పిలుపునిచ్చారు శుక్రవారం వేగేశ్వరపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత ఎక్రే్స క్యాంపులో డాక్టర్ ఆలీ సమక్షంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హారిక గుప్తా మాట్లాడుతూ క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయమైపోతుంది వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా అరికట్ట వచ్చుని స్పష్టం చేశారు క్షయ అనుమానితులకు తప్పనిసరిగా కఫం పరీక్షలు చాతి ఎక్రే్సలు రక్తపరీక్షలు సహా ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ప్రజారోగ్యంపై పరీక్షలకు పెద్దపీట వేస్తుందని క్షయ వ్యాధిగ్రస్తులకు పూర్తి కాలపు ఉచిత చికిత్సతో పాటు నెలకు 1000 చొప్పున ఆర్థిక సహాయం మరియు నీ క్షయమిత్ర మిత్రాల ద్వారా పోషకాహార కిట్లను అందిస్తుందని ఆమె వివరించారు ప్రత్యేకంగా మండలాల్లోని రైస్ మిల్లులు ఇటుక బట్టీలు కోళ్ల ఫారాలు కుటీర మరియు లఘు పరిశ్రమంలో పనిచేసే కార్మికులు తప్పనిసరిగా ఛాతి ఎక్సరేలు కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రెండు వారాల మించి దగ్గు బరువు తగ్గడం ఆకలి మందగించడం మధుమేహ వ్యాధి కలిగిన వాళ్లు మరియు గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వాళ్ళు మన తాళ్లపూడి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఈ శిబిరంలో అనుమానితులకు 70 మందికి. ఉచితంగా ఎక్రే్స పరీక్షలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాయ్, ఆషా బేగం సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి భాగ్యలక్ష్మి ల్యాబ్ సూపర్వైజర్ భీమరాజు మరియు సమీర్ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్లు, నీరు, లైట్లు లేవుడ కాలనీవాసుల ఆవేదనకు స్పందించిన కమిషనర్ డీవీఎస్ నారాయణరావు

**మార్కాపురం జిల్లాజనవరి 9నీలగిరి వార్తప్రతినిధి**

చెన్నారాయనిపల్లి సమీపంలోని ఇందిరమ్మ ఫేజ్‌రెండు కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై పట్టణ మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు వెంటనే స్పందించారు. కాలనీవాసులు ఇచ్చిన వినతిపత్రానికి ప్రతిస్పందనగా మరుసటి రోజు ఉదయం ఏడు గంటలకే సిబ్బందితో కలిసి కాలనీలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. కాలనీలో దయనీయంగా మారిన రోడ్లు, పనిచేయని బోర్లు, వీధిలైట్ల లేమి కారణంగా తాగునీరు, భద్రత సమస్యలు తీవ్రంగా ఉన్నాయని నివాసితులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో నేరుగా మాట్లాడిన కమిషనర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల నిర్మాణానికి ప్రస్తుతం నిధుల కొరత ఉన్నందున కొంత సమయం పడుతుందని కమిషనర్ తెలిపారు. అయితే నివాసం లేని గృహ సముదాయాల వద్ద ఉన్న వీధిలైట్లను గుర్తించి, నివాసం ఉన్న ప్రాంతాలకు తక్షణమే మార్చి ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పనిచేయని బోర్లను మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య లేకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కమిషనర్ స్వయంగా కాలనీలో పర్యటించి భరోసా ఇవ్వడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. 2007లో ఏర్పాటైన ఈ లేఅవుట్‌లో సుమారు 2,000 ఇళ్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు సరైన మౌలిక వసతులు లేకపోవడంతో రోడ్లు గుంతలమయంగా మారి, మొండి గోడలు, చిల్లచెట్లు పెరిగి రాత్రివేళల్లో కాలనీ ఎడారిలా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు, అధికారులను ఆశ్రయించినా తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం దక్కలేదని తెలిపారు. గత ఏడాది శాసనసభ్యులు కాలనీని సందర్శించి హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన నిధులపై నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు గుర్తు చేశారు. ఆ నివేదిక ఆధారంగా అయినా తమ సొంత ఇంటి కల నెరవేరుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నామని చెప్పారు. కనీసం చెన్నారాయనిపల్లి నుంచి కాలనీకి ప్రధాన రహదారి ఏర్పాటు చేస్తే మరిన్ని ఇళ్లు నిర్మించుకుని ప్రజలు నివసించే అవకాశం ఉంటుందని, అత్యవసర సమయాల్లో పట్టణానికి చేరుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. తమ ఆవేదనను ప్రభుత్వానికి చేరవేయాలని అక్కడున్న పత్రికా విలేకరులను కాలనీవాసులు కోరారు.



# మొదలైన సంక్రాంతి ప్రయాణాలు

- ఊరిబాట పట్టిన పట్టణ ప్రజలు
- బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద రద్దీ
- విజయవాడ రహదారిలో బారులు తీరిన వాహనాలు

**హైదరాబాద్,జనవరి9 నీలగిరి వార్త ప్రతినిధి**

విద్యా సంస్థలకు శనివారం నుంచి సంక్రాంతి సెలవులు రావడంతో శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్‌–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. సంక్రాంతి పండగకు 3 రోజుల ముందే పయనమవుతుండటంతో జాతీయ రహదారిపై వాహనాల సందడి నెలకొంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా జాతీయ రహదారిపై పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద మొత్తం 16 టోల్‌ బూత్‌లు ఉండగా వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని పదింటిని విజయవాడ మార్గంలోనే తెరిచారు. ఫాస్టాగ్‌ విధానం అమలులో ఉండటంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. అదనపు టోల్‌ సిబ్బందిని నియమించారు. శని, ఆదివారాల్లో రద్దీ అధికంగా ఉండనుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిక్కిరిపోతున్నాయి. శనివారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు, ఆఫీసులకు వీకెండ్‌ కావడంతో స్వగ్రామాలకు వెళ్లేందుకు హైదరాబాద్‌ నగర వాసులు పోటెత్తారు. పట్టణాల నుంచి సొంతూళ్లకు బయలుదేరిన ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు కళకళలాడుతున్నాయి. మరోవైపు సొంత వాహనాల్లోనూ ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరుతున్నారు. దీంతో ప్రధాన రహదారులన్నీ వాహనాలమయంగా మారిపోయాయి. ÷ముఖ్యంగా హైదరాబాద్‌ నుంచి తెలంగాణలోని వివిధ పల్లెలు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు వెళ్లే వారితో రోడ్లన్నీ నిండిపోయాయి. హైదరాబాద్‌– విజయవాడ 65వ జాతీయ రహదారి అయితే మరింత రద్దీగా మారింది. పంతంగి టోల్‌ గేట్‌ వద్ద వాహనాల బారులు తీరాయి. దీంతో స్వగ్రామాలకు వెళ్లే వారికి ట్రాఫిక్‌ సమస్యగా మారిపోయింది. రద్దీ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రయాణాలు చేయాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

- సమాజంలో సేవ గుణం అలవర్చుకోవాలి- ప్రతీ ఒక్కరూ దేశం కోసం సమాజం కోసం పని చేయాలిలి దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇన్స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్ మెంట్ మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఆదీవూ) సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద 163వ జయంతిని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల సదాశివ నగర్‌లో ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి ప్రధాన వక్త అమృత రాజేందర్ మాట్లాడుతూ చికాగో లో జరిగిన సర్వమత మహాసభలో స్వామి వివేకానంద ప్రపంచానికి భారత ఖ్యాతిని ఖండాలకు వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి, ఆయన బాల్యం నుండి స్వతహాగా అనుభూతి చెందితే తప్ప నమ్మని వ్యక్తి, గురువు శ్రీ రామకృష్ణ పరమహంస సాంగత్యంలో గురు శిష్యుల అనుబంధం గురు పరంపరకు అద్దం పడుతుంది, వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం సాధ్యం అని దేశసేవ, జాతీయత వంటి అంశాలపై వివరంగా మాట్లాడారు, శీల నిర్మాణం జరిగితే ఏ శక్తి మిమ్మల్ని ఓడించడం సాధ్యం కాదు, తల్లి దండ్రుల మార్గ దర్శనం లో గురువుల మార్గదర్శనం స్వామి వివేకానంద ప్రపంచానికి యువతకు దిక్సూచి గా తయారయ్యాడు ఉక్కు కండరాలు పవిత్రమైన మనసు ఉన్న వ్యక్తులు వంద మంది ఇస్తే దేశ రాతను మారుస్తా అన్న తీరు, లక్ష్యం చేరేవరకు విశ్రమించకు అని స్ఫూర్తి నింపిన సూక్తులు యువతకు ప్రేరణ అన్నారు. యువత చదువుతో పాటు సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకొని సమాజ నిర్మాణంలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి సంజయ్, ఐ ఎస్ ఆర్ డి ప్రతినిధులు సోలంకి రవళి, పాఠశాల ఉపాధ్యాయులు స్వరూప రాణి, వాడికారి నవీన్, రమేష్, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.




# ధన్యజీవి కామ్రేడ్ ఉప్పులకాంతారెడ్డి తృతీయ వర్ధంతి వేడుక

- జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమముతో మమేకమై వ్యక్తి కామ్రేడ్ ఉప్పుల కాంతారెడ్డి
- గీతకార్మికసంఘం రాష్టకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు
- పేదలకోసం పనిచేసిన గొప్పనాయకుడు కామ్రేడ్ ఉప్పుల కాంతారెడ్డి
- "సిపిఎం పార్టీ సీనియర్ నాయకులుమెదరమెట్ల వెంకటేశ్వరరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 9**

మునగాల:కమ్యూనిస్టు ఉద్యమంలో అలుపెరగని యోధుడిగాతన జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమముతో మమేకమై పేదల కోసం పని చేసిన గొప్ప నాయకుడు ఉప్పుల కాంతరెడ్డి, అని ఆయన ధన్యజీవి అని గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు, శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో,ఉప్పల కాంతారెడ్డి,3వ వర్ధంతి జరిగింది సందర్భంగా కాంతరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ,మునగాల పరిగణలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తదనంతరం జరిగిన ఉద్యమాల్లో కాంతారెడ్డి కీలక పాత్ర పోషించాలని అని అన్నారు .మునగాల గ్రామ సర్పంచిగా లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్గా సిపిఎం పార్టీ కోదాడ డివిజన్ కార్యదర్శి రైతు సంఘం జిల్లా నాయకుడిగా తన జీవితాంతం ఎర్రజెండా కోసం పేదల కోసం పనిచేశారని ఆయన కొనియాడారు, కోదాడ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ విస్తరించడంలో ఎనలేని కృషి చేశారని తెలిపారు,కమ్యూనిస్టు ఉద్యమ పట్ల ఎర్రజెండా పట్ల అసెంచలమైన విశ్వాసం కలిగిన గొప్పనాయకుడు కాంతారెడ్డి అని చెప్పారు.కాంతరెడ్డి ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలనిఆయన పిలుపునిచ్చారు,ఈయొక్క వర్ధంతి సభ కార్యక్రమంలో సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు,ప్రముఖ డాక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, రైతుసంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, కోదాడ మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, చిలుకూరు మండల కార్యదర్శి నాగటి రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, జుట్టుకొండ వీరయ్య, దాసరి శ్రీనివాస్, సాదే కోటేశ్వరరావు, సిహెచ్ భీమయ్య, నక్క గోపి, వేమ నారాయణ, మరియన్న, జె సాయికుమార్, కర్ణకోటి నవీన్, జె శ్రీనివాస్ కే వెంకటేశ్వర్లు, మరియు కాంతరెడ్డి, కుటుంబసభ్యులు డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.




# కామ్రేడ్‌ఉప్పుల కాంతారెడ్డి మూడవ వర్ధంతి వేడుకలు"

## కాంత రెడ్డి,ఆశయ సాధనకు కృషి చేయాలి. సిపిఎం పార్టీ మునగాల గ్రామశాఖ

- కామ్రేడ్‌ఉప్పుల కాంతారెడ్డి కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలు మరువలేనివి

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 9**

మునగాల: పరగానసిపిఎం సీనియర్ నాయకులు కామ్రెడ్ ఉప్పుల కాంతారెడ్డి కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలు మరువలేనివని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు గడ్డం వినోద్,కిన్నెర వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అండర్పాస్ పై ఓవర్ బ్రిడ్జి నందు కాంతారెడ్డి మూడవ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుదిశ్వాస విడిచే వరకు పార్టీ ప్రజాసంఘాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. మునగాల పరగణాలో కమ్యూనీష్టు పార్టీ చరిత్రను అజేయంగా నిలిపారని గుర్తు చేశారు. సుమారు ఆరు దశాబ్దాల పాటు పార్టీకి అంకితమై పనిచేశారని చెప్పారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనప్పటికి మొక్కపోని ధైర్యంతో ఎత్తిన పార్టీజండాను దించకుండా ముందుకు సాగారని గుర్తుచేశారు. పార్టీ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్య లుగా, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా,పార్టీ కోదాడ డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేశారని చెప్పారు,పదిసంవత్సరాల పాటు మునగాల సర్పంచ్గా,ఇరవై సంవత్సరాలు మునగాల సింగిల్ విండో చైర్మన్ గా,ఐదుదశాబ్దాల పాటు మునగాల లిఫ్ట చైర్మెన్ గా పనిచేసి ఉమ్మడి జిల్లాలో అన్ని పార్టీల వారికి సుపరిచుతులుగా వున్నారని తెలిపారు. ఆయన ఆశ య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు మునగాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయ ణ,బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు ఉడుం కృష్ణ, సిపిఐ నాయకులు సిహెచ్ సీతారాం,మునగాల గ్రామ ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్,వార్డు మెంబర్లు దేవరం శ్రీనివాస రెడ్డి, వల్లోజు వసంత కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జి శివ, ఎం యశ్వంత్, ముస్తఫా, సిపిఎం పార్టీ నాయకులుగడ్డం వెంకటేశ్వర్లు, ఇటికాల వెంకయ్య,గడ్డం వెంకన్న, గడ్డం లింగయ్య, తదితరులుపాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ సంక్రాంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి ప్రజాస్వామ్యం పరిపాలన లో నాలుగు వ్యవస్థలు పటిష్టంగా ఉంటే, మంచి పరిపాలన తో ప్రజలు అభివృద్ధి వైపు నడుస్తుందని, దీనిలో భాగంగా శాసన వ్యవస్థ, పరిపాలన (కార్యనిర్వాహక) వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, చివరగా మీడియా / పత్రికా వ్యవస్థ ప్రజలకు సమాచారాన్ని చేరవేసి, పాలకులను ప్రశ్నిస్తుందని ఈ నాలుగు వ్యవస్థలను గౌరవిస్తూ న్యూ ఇయర్ సంక్రాంతి వేడుకలను తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అద్వర్యం లో నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి విచేసిన ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వ్యవహరిస్తూ ప్రజలకు మంచి జరిగేలా మీడియా పనిచేయాలని, తాళ్లపూడి ప్రెస్ చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. అనంతరం శాసనసభ్యులు ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్య వైశ్య ప్రముఖులు, రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షులు సింహాద్రి జనార్దన్ జయితి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమని రామకృష్ణ, బిషప్ విలియమ్స్, నామన పరమేశ్వరరావు,సిద్దా దుర్గారావు, ఇండుగుల రామకృష్ణ, కుంత ముక్కల కేశవరావు,వల్లభసెట్టి చిన్ని, లాయర్లు పల్లి ప్రకాశ్ రాజు, కవల నాగేశ్వరరావు, కైగాల శ్రీను, తీగిరిపల్లి గోపి, కూచిపూడి గణపతి, మద్దుకురి శంకరం, జగదీష్, పైడిమెట్ట ఎత్తిపోతల అధ్యక్షులు ముళ్లపుడి రామచంద్రం, గన్నిన సత్తిబాబు, తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, ట్రాన్స్కో ఏ.ఈ శ్రీనివాస్, గోపాలపురం ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్, ఏ.పి.ఓ రమాదేవి, ఏ.పి.ఎం మంగాయమ్మ, పలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. డా.అన్నపూర్ణ, డా.సుచందన, డా.స్వర్ణలత, డా.నవ్య లు ప్రెస్ మిత్రులు కు శుభాకాంక్షలు అందించారు. కేకు కటింగ్ తరువాత క్యాలెండర్ ఆవిష్కరణ, చేపట్టారు. రాష్ట్ర సంఘ నాయకులు జోడాల ఉద్యోగ సంఘ డైరీ లు ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

# సాయి బాలాజీ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి

**మార్కాపురం జనవరి 9**
**నీలగిరి వార్త ప్రతినిధి**

మార్కాపురం జిల్లా తర్లుపాడు రోడ్డు వద్ద ఉన్న సాయి బాలాజీ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ సంస్కృతి, పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి హాజరై, విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు వివిధ సంప్రదాయ వేషధారణలతో అలరించారు. చిన్నారులు వేసుకున్న పల్లెటూరి వేషాలు, దేవతల వేషాలు, రైతుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి ప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థినులు పాఠశాల ప్రాంగణంలో అందంగా ముగ్గులు వేసి పండుగ వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశారు.అనంతరం జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో ఐక్యత, క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో మంచి పౌరులుగా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేశారు. సంప్రదాయాలు, సంస్కృతికి అద్దం పట్టేలా జరిగిన ఈ వేడుకలు అందరిలో ఆనందోత్సాహాలను నింపాయి.





# కడివెల్ల రైతులను మోసం చేసిన కరెంట్ లైన్మెన్ కృష్ణ కాంత్

**- రైతుల నుండి సుమారు 10 లక్షల దాకా వసూలు చేసిన లైన్మెన్ కృష్ణ కాంత్ - లైన్మెన్ కృష్ణ కాంత్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు డిమాండ్...**

**ఎమ్మిగనూర్ నీలగిరి వార్త**
**09 -01-2026**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని ఎమ్మిగనూరు మండల పరిధి లోని కడివెల్ల గ్రామంలో రైతులను మోసం చేసి లైన్మాన్ కృష్ణ కాంత్ సుమారుగా 10 లక్షల దాకా వసూలు చేసినట్లు సమాచారం వివరాల్లోకి వెళితే కడవెల్ల గ్రామంలోని అమాయకులైన, నిరుపేదలైన రైతులకు పొలానికి కరెంట్ ట్రాన్స్ఫార్మర్ లైన్లను వేస్తానని అబద్ధపు మాటలు చెప్పి ఒక రైతు కడివెల్ల మద్దిలేటి దగ్గర నుండి 56000.రూ వసూలు చేశాడు.మరో రైతు దగ్గర నుండి 61000.రూ మరో రైతు నుండి 48000 రూ వసూలు చేశాడు.ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామంలోని రైతుల దగ్గర నుండి సుమారుగా కొన్ని లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేసినట్లు ప్రాథమిక సమాచారం.కడివెల్ల గ్రామ రైతులు ఏపీ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీనిగా నాగేష్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల గుండు పోగుల నేపాల్ ను కలసి లైన్మాన్ చేసిన మోసాలను వివరించి వారి ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ కరెంట్ ఉన్నత అధికారులు కడవెల్ల గ్రామాన్ని సందర్శించి కడివెల్ల గ్రామంలోని రైతుల దగ్గర నుండి అక్రమంగా లక్షల రూపాయలు వసూలు చేసి పని చేయకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఇలాంటి వ్యక్తిని లైన్మెన్ కృష్ణ కాంత్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అమాయకులైన రైతుల దగ్గర నుండి వసూలు చేసిన డబ్బులు తిరిగి రైతులకు ఇప్పించి రైతులకు తగు న్యాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కడివెల్ల గ్రామన్నీ సందర్శించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల కన్వీనర్ రవి, ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు సోమన్న , హరి, నవీన్, పెద్దయ్య, విజయ్,యేసుబు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : తెలుగువారి సాంస్కృతి సాంప్రదాయాలు ఆప్యాయత అనురాగాలకు అద్దం పట్టేదే సంక్రాంతి పండుగ అని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ నరేష్ వైస్ చైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ సుకన్య ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హరిదాసు సంకీర్తనతో, గంగిరెద్దుల సన్నాయి మేలాలతో, చిన్నారుల ఆటపాటలతో భోగిమంటల వెలుగులతో సంక్రాంతి సంబరాలను ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. హాజరయ్యారు యాజమాన్యం ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించి ఏర్పాటు చేసిన స్టాల్స్ లను పరిశీలించారు ఎద్దుల బండి గ్రామంలో ఉండే ఇల్లు వంటి సెట్టింగ్స్ ఏర్పాటు చేశారు శాసనసభ్యులు వాటిని సందర్శించి యాజమాన్యాన్ని అభినందించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంతరించిపోతున్న సాంప్రదాయాలను భావితరాలకు తెలియ చేయవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నదన్నారు తెలుగువారి సాంప్రదాయ పండుగ అయిన సంక్రాంతి పండుగ పల్లెలలో ఎంతో ఘనంగా బంధుమిత్రులందరూ కలిసి జరుపుకునేదని అలాంటి పండుగలను నేడు విస్మరిస్తున్నారని అన్నారు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సిబ్బంది సంక్రాంత్రి పండుగ వేడుకలను చిన్నారులకు తెలియజేస్తూ సాంప్రదాయ వేషధారణలతో బొమ్మల కొలువు భోగి పండ్లు ఆటపాటలతో జరిపించడం అభినందనీయమని ఉన్నంత విలువలతో విద్యను అందిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సురపనేని చిన్ని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్జీలు రామకృష్ణ తెలుగుదేశం యువ నాయకులు మద్దిపట్ల సురేష్ సంస్కృత ఉపాధ్యాయులు పండితులు కామేశ్వర శర్మ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ నరేష్, వైస్ చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ సుకన్య, డైరెక్టర్ సౌజన్య. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి బీమా పాలసి ప్రజలకు భరోసా..ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

**మంత్రాలయం జనవరి 9 (నీలగిరి వార్త)**

మంత్రాలయం:ఎల్ఐసి బీమా పాలసి ప్రజలకు ఎంతో భరోసా గా ఉంటుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలోని హెచ్ ఆర్ బి కళ్యాణ మండపం లో నిర్వహించిన లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫి) కడప డివిజన్ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాజరైన ఎమ్మెల్యే కు లియాఫి అధ్యక్షులు జయ భారతి రెడ్డి మరియు కమిటీ సభ్యులు బోకే అందజేసి పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి మాట్లాడుతూ 1956లో ప్రారంభమైన ఈ సంస్థ రూ 5 లక్షల రూపాయలతో ప్రారంభమై ఈ రోజు నాటికి ఈ సంస్థ దాదాపు రూ 50 లక్షల కోట్లతో అభివృద్ధి చెందడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.ప్రతి ఒక్కరి కి ఎల్ఐసి భీమ ఉండటం వల్ల ఎదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఎల్ఐసి అండగా నిలవడం జరుగుతుందని వివరించారు.అంతే కాకుండా 50 వేల రూపాయలు మించి కమిషన్ పొందే ఏజెంట్లకు రేషన్ కార్డు తొలగిపోవడం దారుణమన్నారు. దీనికి తోడు ప్రోపోషన్ ట్యాక్స్ పేరుతో ఏజెంట్ల ఎదుర్కొంటున్న సమస్యలను వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి కి శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# మార్కాపురం జిల్లాలో ఆర్యవైశ్య జర్నలిస్టులకు నూతన సారథి

**మార్కాపురం,జనవరి 9**
**నీలగిరి వార్తప్రతినిధి.**



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం మార్కాపురం జిల్లా అధ్యక్షుడిగా గొంట్ల కృష్ణను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ, గుర్తింపు పొందిన ఆర్యవైశ్య జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సంఘం పనిచేస్తోందని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, సంక్షేమ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆయన నూతన జిల్లా అధ్యక్షుడికి సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధ్యక్షుడు గొంట్ల కృష్ణ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఆర్యవైశ్య జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలుకు అంకితభావంతో కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సంఘం అభివృద్ధి కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు.

# మాంటిస్సోరిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ మాంటిసోరి స్కూల్ విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. తాళ్లపూడి మాంటిసోరి హై స్కూల్ లో శుక్రవారం నాడు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలు రంగవల్లుల పోటీలో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వివి అనీష్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమైన సంక్రాంతితో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని కోరారు. విద్యార్థులు వేసిన రంగవల్లులు వగదానికి మించి ఒకటి పోటీగా ఉన్నాయని కొనియాడారు. మామిడి తోరణాలు, గంగిరెద్దు, గొబ్బెమ్మలు, పిండివంటలతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. రంగవల్లుల పోటీల్లో విజేతలతో ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రు పాల్గొన్నారు.







# మార్కాపురం సబ్ జడ్జి కోర్ట్ ఏ జి పి గా నాగేంద్ర రాజు బాధ్యతలు

**మార్కాపురం, జనవరి 9,నీలాగిరి వార్త:**



మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏ జి పి)గా తర్లుపాడు కు చెందిన న్యాయవాది వనపర్తి నాగేంద్ర రాజు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వానికి సంబంధించిన సివిల్ కేసుల్లో న్యాయ సలహాలు అందించడంతో పాటు, ప్రభుత్వం తరఫున కోర్టులో వాదనలు వినిపించనున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు నూతన ఏ జి పి ను కలిసి అభినందనలు తెలిపారు.

# తోట రామకృష్ణను అభినందించిన వైయస్ జగన్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, తూర్పు గోదావరి అధ్యక్షులు చెల్లిబోయిన వేణు గోపాల కృష్ణ ల ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గం లో తోట రామకృష్ణ చాలా ఆక్టివ్ గా పనిచేస్తున్నారని, అలాగే మొన్న జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో నియోజకవర్గ లోనే 9 వేలు సంతకాలు పెద్దేవం గ్రామం మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి తోట రామకృష్ణ ను అభినందిస్తూ శాలువతో సత్కరించారు. అభినందించారు.

